ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 శనివారం 20 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## అమెరికాతో టారిఫ్ సమస్యలకు 8-10 వారాల్లో పరిష్కారం

అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాలు మరో రెండు నెలల్లో పరిష్కారమవుతాయని ప్రధాన ఆర్థిక సలహాదారు వి అనంత నాగేశ్వరన్ అన్నారు. గురువారం కోల్‌కతాలో జరిగిన భారత్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. రెండు ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి ఇవి సానుకూలంగానే ఉన్నాయి. ఇరు దేశాలు పరస్పర ప్రయోజనాలతో వాణిజ్య ఒప్పందం కోసం కృషి చేస్తున్నాయి. రష్యా చమురు కొనుగోళ్ల కారణంగా విధించిన అదనపు 25 శాతం టారిఫ్‌పై తుది నిర్ణయం తీసుకోవడమే కాకుండా పరస్పర సుంకాల రేటును ఇప్పుడున్న 25 శాతం నుంచి దాదాపు 10-15 శాతానికి తగ్గించే అవకాశం ఉంది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# నీటి వినియోగ లెక్కల్లేవ్



- గోదావరి, కృష్ణాలో ఏ ప్రాజెక్టు కింద ఎంత నీటిని వాడుతున్నామో తెలియట్లేదు
- ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- 'కాళేశ్వరం'పై విచారణను సీబీఐకి ఇస్తే 48 గంటల్లో తేలుస్తామన్న కిషన్‌రెడ్డి ఎక్కడ?
- సరిపడా యూరియా ఇవ్వకుండా రాష్ట్రంపై కేంద్రం కక్ష సాధిస్తోందని ఆరోపణ
- కేసీఆర్, ఎల్ అండ్ టీ వల్లే మెట్రో రైలు అంచనా వ్యయం పెరిగిందన్న సీఎం

**సూర్య న్యూఢిల్లీ:**

కృష్ణా, గోదావరి నదుల్లో ఏ ప్రాజెక్టు కింద ఎంత నీటిని వినియోగిస్తున్నామన్న లెక్కలు ప్రభుత్వం వద్ద లేవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గోదావరి జలాల్లో రాష్ట్రానికి 968 టీఎంసీల నీటి కేటాయింపులున్నా అందులో ఎంత నీటిని వాడుతున్నామన్న దానిపై స్పష్టత కొరవడిందన్నారు. శుక్రవారం ఢిల్లీలో వివిధ అంశాలపై సీఎం రేవంత్ మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఇందులో భాగంగా నీటి వినియోగ లెక్కల గురించి ఆయన వివరించారు. 'గోదావరిలోని 968 టీఎంసీల నీటి కేటాయింపుల్లో ఎన్ని టీఎంసీల నీటిని రాష్ట్రం వాడుకుంటోందో ఎవరికీ తెలియదు. ఏ ప్రాజెక్టు కింద ఎంత నీటిని వాడుతున్నదీ.. ఎంత ఆయకట్టుకు నీళ్లిస్తున్నదీ తెలియకుండా గత ప్రభుత్వం అంతా గందరగోళం చేసింది. ఒక ప్రాజెక్టు ఆయకట్టును ఇంకో ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టులో కలిపి

- మిగతా 2లో

## రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

- తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి
- పీఏఎఫ్ఐ సదస్సులో పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- న్యూజెర్సీ గవర్నర్ సహా పలువురు ప్రముఖులతో వరుస సమావేశాలు





## ఓట్ల చోరీని.. భారత జెన్ జీ అడ్డుకుంటుంది

- భారత్‌లోనూ జెన్-జీ ఓట్ల చోరీని అడ్డుకుంటుందని కాంగ్రెస్ అగ్ర నేత
- రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని యువత, విద్యార్థులే కాపాడుకుంటారు
- వారి పోరాటానికి అండగా ఉంటా: రాహుల్..
- ఇది అంతర్యుద్ధాన్ని ప్రేరేపించడమే: బీజేపీ



## లంబాడీల ఎస్టీ హొదాపై సుప్రీంలో విచారణ

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు
- తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా
- అసలైన ఆదివాసీ తెగలతో పోలిస్తే ఈ వర్గాలు ఇప్పటికే ఆర్థికంగా, సామాజికంగాఅభివృద్ధి చెందాయి

## నెలాఖరున మోడీ ట్రంప్ భేటీ

- మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం సాధ్యమేనా?
- ఇద్దరు నాయకుల మధ్య సమావేశం భారతదేశం-అమెరికా సంబంధాలను పునరుద్ధరిస్తుందా?



## ముస్లింలకు ఆర్థిక భరోసా

- 'ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన''రేవంతన్నా కా సహారా.. మిస్కీనో కే లియే' పథకాలు
- ఫకీర్, దూదేకుల వర్గాలకు మోపెడ్‌లు లక్ష రూపాయల సాయం: అడ్లూరి లక్ష్మణ్
- రెండు పథకాలను ప్రారంభించిన మంత్రి

**సూర్య హైదరాబాద్**

రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి, ఆర్థిక భరోసాకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

- మిగతా 2లో



## ఎమ్మెల్యేలను దొంగిలించడం పెద్ద నేరం

- రాహుల్‌ది రెండు నాల్కల ధోరణి
- బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్
- రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఎన్నిక నిర్ణయిస్తుంది

## పదవీ విరమణా? రాజీనామానా?

- వివరాలు తెలుసుకొని మూడు వారాల్లో అఫిడవిట్ వేయండి
- ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి కేసులో పిటిషనర్‌కు హైకోర్టు ఆదేశం
- 2021, నవంబర్‌లో జరిగిన మండలి ఎన్నికల్లో ఎమ్మెల్యే కోటాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా మాజీ ఐఏఎస్ వెంట్రామిరెడ్డి ఎన్నికైన విషయం విదితమే.



**సూర్య హైదరాబాద్**

ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన వెంకట్రామిరెడ్డి తన అఖిల భారత సర్వీస్‌కు పదవీ విరమణ చేశారా.. లేక రాజీనామా చేశారా.. అన్న వివరాలు లేకుండా పిటిషన్ దాఖలు చేస్తే ఎలా అని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం నుంచి వివరాలు తెలుసుకొని మూడు వారాల్లో అదనపు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. 2021, నవంబర్‌లో జరిగిన మండలి ఎన్నికల్లో ఎమ్మెల్యే కోటాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా మాజీ ఐఏఎస్ వెంట్రామిరెడ్డి ఎన్నికైన విషయం విదితమే. ఈ ఎన్నిక చట్టవిరుద్ధమంటూ జగిత్యాల జిల్లాకు చెందిన జె.శంకర్‌తోపాటు మరొకరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. '2007 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ వెంకట్రామిరెడ్డి 2021, నవంబర్ 15 వరకు అధికారిగా

- మిగతా 2లో

# అభివృద్ధి పనులపై వారంలోగా ప్రతిపాదనలు



- అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం ఆదేశం
- నిధుల లభ్యత ఆధారంగా 1:3 నిష్పత్తిలో ప్రతిపాదనలు తీసుకురావాలి
- ప్రతిపాదనల సంఖ్య ఎక్కువగా ఉంటే సంవత్సరాల వారీగా ప్రాధాన్యక్రమంలో విభజన చేయాలి

**సూర్య హైదరాబాద్**

అభివృద్ధి పనులకు తక్షణం నిధులు విడుదల చేయాల్సిన ప్రతిపాదనలను ప్రాధాన్యక్రమంలో జాబితాల వారీగా అన్ని శాఖల ప్రధాన కార్యదర్శులు వారంలోగా అందజేయాలని మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. రాష్ట్ర మౌలిక సదుపాయాలు, మూలధన పెట్టుబడులపై ఏర్పాటైన ఉపసంఘం శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సమావేశమైంది. ఉపసంఘం సభ్యులు, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సీఎస్ రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్యకార్యదర్శులు పాల్గొన్నారు. గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయకుండా పలు పనులను ప్రారంభించిందని, వాటిని శాఖల వారీగా ప్రాధాన్యక్రమంలో విభజించాలని ఉపసంఘం సూచించింది. నిధుల లభ్యత ఆధారంగా 1:3 నిష్పత్తిలో ప్రతిపాదనలు తీసుకురావాలని మంత్రులు సూచించారు. ప్రతిపాదనల సంఖ్య ఎక్కువగా ఉంటే సంవత్సరాల వారీగా ప్రాధాన్యక్రమంలో విభజన చేయాలని అధికారులను భట్టి ఆదేశించారు. ఏయే శాఖలో ఏయే పనులు పెండింగ్‌లో ఉన్నాయి, వాటికి ఇప్పటివరకూ చేసిన ఖర్చెంత, విడుదలైన నిధులెన్ని, ఇంకా ఎంత అవసరం.. అనే వివరాలపై మంత్రులు సమీక్షించారు. పలు పనులను గతంలో ఆర్థికశాఖ నుంచి నిధులు విడుదల కాకుండానే ప్రారంభించడంతో వాటికి ఇప్పుడు నిధుల విడుదల సమస్యగా మారిందని గుర్తించారు. ఇకముందు చేపట్టే పనుల

- మిగతా 2లో




## 474 పొలిటికల్ పార్టీల గుర్తింపు రద్దు

- వరుసగా ఆరేళ్ల పాటు పోటీ చేయకపోవడంతో రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తూ నిర్ణయం
- ఎన్నికల ప్రక్రియ ప్రక్షాళనలో భాగంగా గుర్తింపులేని పార్టీలపై ఈసీఐ దృష్టి
- మరో 359 పార్టీల గుర్తింపు రద్దు చేసే ప్రక్రియలో ఈసీఐ ఉన్నట్లు సమాచారం

# తంగడపల్లి ప్రభుత్వ పాఠశాలలో చిత్రలేఖనం పోటీలు

-మహిళా మోర్చా ఆధ్వర్యంలో సేవ పక్వాడ్ కార్యక్రమం

**చౌటుప్పల్.సెప్టెంబర్ 19. ప్రభాత సూర్య:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ, సేవా పక్వాడ్, మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం ఆత్మ నిర్భర భారత్ , వికసిత్ భారత్, కార్యక్రమాలను చౌటుప్పల మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్తున్న సందర్భంగా ప్రధానమంత్రి కి అభినందనలు తెలుపుతూ చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య,



సేవా పక్వాడ్ కన్వీనర్ ఆలె చిరంజీవి, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గోని దీపిక, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుగు విజయలక్ష్మి, మున్సిపల్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, బత్తుల జనార్ధన్ గౌడ్, చికూరి ప్రభాకర్, కడారి ఐలయ్య, బీజేవైఎం నాయకులు దిండు



భాస్కర్,నాయకులు ఎల్లంకి పాండు,వరగంటి భాను ప్రకాష్,ప్రధాన కార్యదర్శి తోకల సాయికుమార్, మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండెబోయిన వేణు, ఉడుగు శ్రీశైలం, పట్టణ కార్యదర్శి పర్నే గాయత్రి రెడ్డి,జె.కృష్ణవేణి, బి.మమత, బి . విజయలక్ష్మి,అశ్విని, దుర్గయ్య,ముత్యాలు, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## బైకని నరేందర్ యాదవ్ ని పరామర్శించిన -

కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం
మైనార్టీ నాయకుడు యండి
రహీం షరీఫ్
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు
మాధగోని జంగయ్య గౌడ్



**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 19( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైకనినరేందర్ యాదవ్ ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇంటివద్దే వైద్యం చేయించుకుంటూన నరేందర్ ని వారి నివాసంలో పర్మర్శించిన కాంగ్రెస్ పార్టీ మునుగోడునియోజకవర్గం మైనార్టీనాయకుడు యండి రహీం షరీఫ్,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో వైయస్సార్, యువసేననాయకుడు లొంగరి యాదగిరి కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ నాయకులు ఆంబోతు రామునాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల స్టూడెంట్స్ కౌన్సిల్ ఎన్నికలు.



**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 19( ప్రభాత సూర్య ):** విద్యార్థులలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపే లక్ష్యంతో తెలంగాణ ఆదర్శ పాఠశాల, యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం లో స్టూడెంట్స్ కౌన్సిల్ ఎన్నికలు ఉత్సాహంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో హెడ్ బాయ్స్, హెడ్ గర్ల్స్ పదవులకు పోటీ పడ్డారు.ఈ ఎన్నికల ప్రక్రియలో ఆరవ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యం విలువలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పాఠశాల యాజమాన్యం పారదర్శకమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దీపా జోషి మరియు అధ్యాపక బృందం, ఎన్నికల విధానం, ఓటింగ్ ప్రక్రియ గురించి విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి** వనపర్తి జంగిడి పురం బ్లాసమ్స్ ప్లే వే స్కూల్ విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం బ్లాసమ్స్ ప్లే వే స్కూల్ ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయుల ఆయన విద్యార్థులకు బ్లాసమ్స్ ప్లే వే స్కూల్ యజమాన్యం ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ అనురాధ మల్లెపల్లి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి దేశ పౌరులని ప్రపంచానికి శాసించగల శక్తులుగా తయారవుతారని అన్నారు. నేటితరం విద్యార్థులు రేపటి భవిష్యత్ తరాలకు మార్గదర్శులకు అవుతారని పేర్కొన్నారు. బ్లాసమ్స్ ప్లే వే స్కూల్ విద్యార్థులు గొప్ప ప్రయోజకులుగా మరి వారి తల్లిదండ్రులకు చదువుకున్న స్కూల్కు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో బ్లాసమ్స్ ప్లే వే స్కూల్ డైరెక్టర్ అనురాధ మల్లెపల్లి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధన్యవాదాలు తెలిపిన హెడ్ మాస్టర్ మోహన్ రావు,






ఉపాధ్యాయ బృందం..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాదాపూర్ నందు వయా ప్లస్ విన్స్ హైవేస్ రాకీ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణం పరిశుభ్రత, మొక్కలు నాటుట, గ్రీనరీ షెడ్ ఏర్పాటు , వాల్ పెయింటింగ్, కూర్చొనే బెంచీలు తో ఆకర్షణీయంగా పాఠశాల ఆవరణం ను చేయించడం జరిగింది. సహకారభావంతో దాతృత్వ గుణాన్ని కలిగి ప్రభుత్వ పాఠశాల లో చదివే పిల్లల వాతావరణం పరిశుభ్రం గా పచ్చని చెట్లు తో వికసించాలని తలంపు తో చేపట్టిన బృహత్తర కార్యక్రమం కు కృతజ్ఞతలు తో కూడిన అభినందనలు ప్రధానోపాధ్యాయులు మోహన రావు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సుధారాణి, లీలా దేవి, బాలా మణి, రాజగోపాల్ రెడ్డి, ప్రసాద్, ప్రేమ్ కుమార్, సారిక, నవ్య తదితరులు పాల్గొన్నారు .

# బాలుర వసతి గృహాన్ని సందర్శించిన మున్సిపల్ కమిషనర్





**చౌటుప్పల్.సెప్టెంబర్ 19. ప్రభాత సూర్య:** హాస్టల్ నిద్ర, సందర్శనలో భాగంగా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని ప్రభుత్వ షెడ్యూలు కులముల బాలుర వసతి గృహాన్ని శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి సందర్శించారు. హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలను ఆయన పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతిరోజు భోజన సౌకర్యం కల్పించాలని సిబ్బందికి తెలియజేశారు. విద్యార్థులకు ఉన్న సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, జనరల్ నాలెడ్జ్ పై వారికున్న అవగాహన ప్రతిభను అని పరీక్షించారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్లో సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని విద్యార్థులకు తెలియజేశారు. స్టోర్ రూమ్ లో ఉన్న సరుకులు పరిశీలించారు. భోజనశాల గది, మంచి నీటి సౌకర్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు అపరిశుభ్రతకు లోనవకుండా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి రోజు యూనిఫాం ధరిస్తూ శుభ్రంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. గతంలో ఉన్నదాని కన్నా ఎక్కువగా మెరుగుపడిన హాస్టల్ వసతిని చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు...!

-లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్టులు అందజేత...
-చౌటుప్పల్ సీఐ జి. మన్మధ కుమార్
-చౌటుప్పల్ ఎస్సై ఉపేందర్ రెడ్డి
-మండల విద్యాధికారి ఈ గురువారావు




**చౌటుప్పల్.సెప్టెంబర్ 19. ప్రభాత సూర్య :** విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని చౌటుప్పల్ సీఐ జి మన్మధకుమార్ అన్నారు.చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో ట్రెజరీ లయన్స్ చిలువేరు మంగయ్య దాతృత్వంతో విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్, ఎస్ఐ ఉపేందర్ రెడ్డి పాల్గొని వారి చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇక్కడి సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదివి గొప్ప ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.నేటి బాలలే రేపటి పౌరులని నవ సమాజ స్థాపనకు విద్యార్థులు తోడ్పడాలని అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. అనంతరం ఎస్సై ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది గొప్ప గొప్ప స్థాయిలో స్థిరపడి దేశ సేవకు అంకితం అయ్యారని తెలిపారు.




ఉపాధ్యాయులు చెప్పింది వింటూ,శ్రద్ధగా చదువుకుంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని విద్యార్థులకు తెలిపారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలు కల్పించబడుతున్నాయని, సద్వినియోగం చేసుకుని చదువుకోగలిగితే భావిభారత పౌరులుగా ఎదగవచ్చునని మండల విద్యాధికారి ఈ గురువారావు విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు టైప్ బెల్టు అందించి దాతృత్వం చాటుకున్న సిలివేరు మంగయ్య ని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఈ గురువారావు, ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు తిరందాజ్ జగన్, మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ పాషా, వెంకటేశం, వేముల నరసింహ,పోలోజు రాజు చారి, చింతల ప్రభాకర్ రెడ్డి, సిలివేరు శివ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హత్కర్గా మేళ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ శిల్పారామం లో డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ , మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు వీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో హత్కర్గా మేళ ( స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో) మై హ్యాండ్లూమ్ మై ప్రైడ్ మేళ ను శనివారం అగ్రికల్చర్ మార్కెటింగ్, కోఆపరేషన్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. దాదాపుగా పంతొమ్మిది రాష్ట్రాలకి చెందిన చేనేత హస్తకళా ఉత్పత్తులు ప్రదర్శించారు. మంత్రివర్యులు కలియ తిరిగి చేనేత కళాకారులతో మాట్లాడారు.ప్రభుత్వం ఎల్లపుడు చేనేత కళాకారులకి అండగా ఉంటుంది అని తెలిపారు. వారితోపాటు వీవెర్స్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు .

## నల్గొండలో ఏ ఎస్ ఎంటర్ ప్రైసెస్ ప్రారంభం



**నల్గొండ సెప్టెంబర్ 19 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణ సాగర్ రోడ్ ఇషా కన్వెన్షన్ ప్రక్కన సాయి నందన కాలనీలో శుక్రవారం ఏఎస్ ఎంటర్ ప్రైసెస్ నిర్వాహకులు షేక్ చాంద్ పాషా షాపును ప్రారంభించి మాట్లాడారు. ఈ యొక్క షాప్ లో నూతన నిర్మాణ గృహ,పరిశ్రమలు, ఇతరాత్ర అవసరాల కోసం నాణ్యమైన చౌక ధరలకు అల్యూమినియం ఫ్రేమ్స్, ఫ్యాబ్రికేషన్స్, ఇంటీరియర్స్, స్లైడింగ్ డోర్స్, మరియు విండోస్ నిర్మాణాలకు అవసరమైన ప్రతి వస్తువులు లభించునని ఈ అవకాశం పట్టణ, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ మహేందర్ ఎంటర్ప్రైజెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బస్తి దావఖాన, పార్క్ లో ఉన్న 2.5 టన్నుల వ్యర్థాలను తొలగించిన బిజెపి నాయకులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రభాత సూర్య) :** ప్రతి ఒక్కరు తమ తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుంటూ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కూకట్ పల్లి డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు బాలు యాదవ్ అన్నారు. స్వచ్ఛభారత్ అభియాన్ (పక్వాడ) లో భాగంగా శుక్రవారం డివిజన్ పరిధిలో గల ప్రగతి నగర్ బస్తి దవాఖానా, హెచ్ఎండిఏ పార్క్, రోడ్లమీద ఉన్న దాదాపు 2.5 టన్నుల వ్యర్ధాలను బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో ఎవరు చెత్త వేయవద్దు అని, ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి వద్దకు వచ్చే చెత్త ఆటోలలో వేయాలని ప్రజలకు సూచించారు. రోడ్లమీద చెత్తను వేయడం వలన వ్యర్థ పదార్థాలు కూలిపోయి అనారోగ్యల బారిన పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు భూపాల్ రెడ్డి, జిఎస్ శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకుడు గంగుల రాజిరెడ్డి, బీజేవైఎం సాయి, వాయిస్ ప్రెసిడెంట్ కవిత, వాయిస్ ప్రెసిడెంట్ ప్రశాంత్, సీనియర్ నాయకుడు మురళీ, మహిళా మోర్చా సంధ్య, రజినీ, అరుణ, సుకనియా, కిషోర్, నరేష్, విక్రమ్, రవి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని స్వచ్ఛ భారత్ అభియాన్ ని విజయవంతం చేశారు.

## కలం వీరునికి జన్మదిన శుభాకాంక్షలు.

కూకట్ పల్లి జర్నలిస్ట్ ల సమక్షంలో న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ బాసురు సాయి జన్మదిన వేడుక




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లో న్యూస్ ఎక్స్ ప్రెస్ తెలుగు దిన పత్రిక ఎడిటర్ బాసురు సాయి జన్మదిన వేడుక జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు తెల్ల హరికృష్ణ కూకట్ పల్లి నియోజకవర్గంలోని పత్రికా విలేఖర్ల సమక్షంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు హరికృష్ణ మాట్లాడుతూ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండి, రాసే ప్రతీ అక్షరాన్ని సమాజ శ్రేయస్సు కొరకై పాటు పడుతూ, పెన్ను ను గన్ను గా మలిచి అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టించి పత్రికా రంగంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ సాయి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ పరమేష్ తో పాటు న్యూస్ ఎక్స్ ప్రెస్ కూకట్ పల్లి రిపోర్టర్ షబ్బీర్, కూకట్ పల్లి రిపోర్టులు నాగరాజు, శ్యామ్ సుందర్, పంతం వెంకటేష్, కుల్ల రాజు, నగేష్, అంజి బాబు, కోటేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన జడ్పీ సీఈవో శోభారాణి

-ఎంజేపీటీ బాలికల పాఠశాల,వసతి గృహం తనిఖీ...

**చౌటుప్పల్. సెప్టెంబర్ 19. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండల కేంద్రం,తూప్రాన్ పేట గ్రామ పంచాయతీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను యాదాద్రి జిల్లా జడ్పీ సీఈఓ శోభారాణి, చౌటుప్పల్ ఎంపీడీవో సందీప్ కుమార్ తో కలిసి శుక్రవారం పరిశీలించి లబ్ధిదారులకు తగు సూచనలను తెలియజేశారు. త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలికల పాఠశాల, హాస్టల్ ను రాత్రి బస కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులకు తయారు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. పాఠశాల పరిసర ప్రాంతాలను, వంటగదులను, విద్యార్థుల తరగతి గదులను, స్టోర్ రూమ్, బాలికలకు వండించే బియ్యాన్ని, ఇతర ఆహార పదార్థాలను, కూరగాయలు వంటి వాటిని పరిశీలించారు. రోజు భోజనం ఎలా ఉంటుందని,ఎలా చదువుకుంటున్నారని



విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన బతుకమ్మ ఆటపాటల కార్యక్రమంలో వారు విద్యార్థినీలతో కలిసి బతుకమ్మ ను ఆడారు. అనంతరం హాస్టల్ లో నిద్ర చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్, ఎంపీవో అంజిరెడ్డి, తూప్రాన్ పేట పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్యాణి నగర్ కాలనీ ముంపుకు బాధ్యులు ఎమ్మెల్యే, కార్పొరేటర్

వరద ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటాం

ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రభాత సూర్య) :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బాలానగర్ డివిజన్ లోని లోతట్టు ప్రాంతాలైన కల్యాణి నగర్ కాలనీ ముంపుకు గురైందని తెలుసుకొని వెంటనే స్పందించి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంఛార్జి, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ తో సంప్రదించి,ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య సహకారంతో ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి హైడ్రా టీంను రంగం లోకి దింపి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ కల్యాణి నగర్ కాలనీ ముంపుకు బాధ్యులని ఆరోపించారు. ఈ సమస్య ఎప్పటినుండో ఉందని, శాశ్వత పరిష్కారం కోసం ఎప్పుడు ప్రత్నించలేదని అన్నారు. కేవలం కాలనీ “ఓట్ల- రాజకీయం” చేశారని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నియోజకవర్గ ఇంఛార్జి బండి రమేష్ దృష్టికి సమస్యను తీసుకొనివెళ్ళి శాశ్విత పరిష్కారం చూపిస్తాం అని అన్నారు. వరద నీటిని హైడ్రా టీంతో నీటిని మోటార్ సహాయంతో తోడి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించిన యుగంధర్ రెడ్డి కి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణి నగర్ ప్రెసిడెంట్ వసంత్ రావు, మాజీ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నాగరాజు, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, కాలకుంట్ల స్వాతి, త్రిలోచన్, శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నాయకులు ముక్తార్ అహ్మద్, ఖాదర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన పైళ్ళ లింగారెడ్డి , బొల్లెపల్లి కుమార్ కు సన్మానం




**భువనగిరి, సెప్టెంబర్ 19( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన పైళ్ళ లింగారెడ్డికి, ప్రభుత్వ ప్రత్యేక న్యాయవదిగా నియమితులైన బొల్లెపల్లి కుమార్ కు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లింగారెడ్డి, కుమార్ మాట్లాడుతూ మమ్ములను ప్రభుత్వ న్యాయవాదులుగా నియమాకానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా పరిధిలోని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.వి గౌడ్, అడిషనల్ పిపి వంచ దామోదర్ రెడ్డి, న్యాయవాదులు ఎం. రాజిరెడ్డి, నక్కల మల్లేశం, నరసింహ యాదవ్, బబ్బురి హరినాథ్, కేశవరెడ్డి, విద్యాసాగర్, జంగారెడ్డి, రాంమ్ రెడ్డి, జిట్ట భాస్కర్ రెడ్డి ఉపాధ్యక్షురాలు రేణుక, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సిహెచ్. ఐలయ్య, బొమ్మ వెంకటేష్, కుక్కదువ్వ కృష్ణ, బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

ఉచిత కంటి వైద్య శిబిరం...

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్

వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

**చౌటుప్పల్. సెప్టెంబర్ 19. ప్రభాత సూర్య :** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఈనెల 21 ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి తెలియజేశారు. చౌటుప్పల్ పట్టణం, లక్కారం, తంగడపల్లి, లింగారెడ్డిగూడెం, తాళ్ళ సింగారం, లింగోజిగూడెం లో నివసించే ప్రజలకు ఉచిత



కంటి వైద్య శిబిరం ను కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరంను చౌటుప్పల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలోఉదయం 9 గంటల నుండి కంటి వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. 50 సంవత్సరాల వయసు పైబడిన వారు ఇట్టి అవకాశం సద్వినియోగపర్చుకోవాలని వారు కోరారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారని సూచించారు.

## గ్రామ దేవతలను కొలుచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

-ఇంద్ర పాల ముత్యాలమ్మ

దేవస్థాన నిర్మాణమునకు సమావేశం....

-సెప్టెంబర్ 22న శ్రీ దుర్గా మాత విగ్రహ ప్రతిష్ట...



**చౌటుప్పల్.సెప్టెంబర్ 19. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 10వ వార్డులో ఆనాదిగా పూజలు అందుకుంటున్న ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లికి నూతనంగా దేవస్థాన నిర్మాణానికి సంబంధించి పలు కుల సంఘాలు దేవస్థానం ఆవరణలో శు క్రవారం సమావేశం నిర్వహించారు. ముందుగా అమ్మవారికి కుమ్మరులు దీపారాధన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలు కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ.. 100 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈశాన్య ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లికి ప్రతి సంవత్సరం ఘనంగా అన్ని కులాల వారు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడం జరుగుతుందని అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ దినదినాభివృద్ధి చెందుతున్న సందర్భంగా గ్రామ దేవతలను కొలుచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. దీనిలో భాగంగా గుడి నిర్మాణం కు త్వరలో కమిటీని ఏర్పాటు చేసుకొని గుడి నిర్మాణానికి పూనుకుంటామని తెలిపారు. విజయదశమి సందర్భంగా దేవస్థానం ఆవరణలో సెప్టెంబర్ 22వ తేదీన శ్రీ దుర్గా మాత విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. దీనికిగాను త్వరలో ఉత్సాహ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 2వ తేదీన ఘనంగా దసరా ఉత్సవం ను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ యొక్క సమావేశంలో పలు కుల సంఘాల పెద్దలు చింతకింది అంజయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఎరుకల భీమయ్య గౌడ్, ఎర్రసాని సతీష్ యాదవ్, ఎరుకల నరేష్ గౌడ్, చింతకింది శేఖర్ గౌడ్, ఉడుగు మల్లేష్ గౌడ్,పల్చం ఉత్తరయ్య ముదిరాజ్, పాశం రామాంజనేయులు ముదిరాజ్, పాలకుర్ల స్వామి గౌడ్, ముత్యాల మోహన్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, ఎల్లంకి పాండుగౌడ్, ఎరుకల మల్లేష్ గౌడ్, తొర్పునూరి మల్లేష్ గౌడ్, చెరుకు శివ గౌడ్, మారుపాక నాగరాజు, మారుపాక నరేష్, పల్చం సత్యం, లోకమోని మల్లేష్, సురిగి రాములు, భరత్ కుమార్, నరసింహ చారి, అనంతుల నరసింహ, ఎరుకల రాములు, రాజపేట శ్రీశైలం, ఎరుకల వెంకటేశం, మహిళలు ఆవుల అండాలు, బాలమణి, మారుపాక యాదమ్మ, కేతమ్మ, శాలివాహన సంఘం అధ్యక్షులు సిలువేరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి ప్లాట్లను కాపాడాలని ప్లాట్ల యజమానులు నిరసన




**తుర్కయంజాల్, సెప్టెంబర్ 19, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి మన్నెగూడ రెవెన్యూ పరిధిలో గత 20 సంవత్సరాల క్రితం లేఅవుట్ అయిన ప్లాట్లను కొందరు వ్యక్తులు కబ్జా చేసి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కబ్జాదారుల నుంచి ప్లాట్లను కాపాడితే తాము ఇళ్ల నిర్మాణం చేసుకుంటామని ప్లాట్ల యజమానులు వాపోయారు. తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి మన్నెగూడ ఎంఎం కుంట సర్వే నంబర్ 510,511,512లోని భూమిని20 సంవత్సరాల క్రితం లే అవుట్గా మార్చగా అందులో ప్లాట్లను కొనుగోలు చేశామని అయితే ఇటీవల కొందరు వ్యక్తులు తమకు చెందిన ప్లాట్లను కబ్జా చేసి తమ భూమి అని చెప్తూ ప్లాట్ల యజమానులను ఇళ్లు నిర్మించకుండా అడ్డుకుంటున్నారని అన్నారు.ఇప్పటికే ఈ విషయమై ఎమ్మార్వోకు ఆర్డీవోకు, కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని అధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని




వారు కోరారు. అంతకు ముందు భూ కబ్జాదారుల నుంచి తమ ప్లాట్లను రక్షించాలని కోరుతూ ప్లాట్ల యజమానులు ఎంఎం కుంటలోని వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ల యజమానులు రమేష్ గౌడ్, అంజయ్య, కాంతారావు, లక్ష్మారెడ్డి, నరసింహారెడ్డి, చక్రవర్ధన్, జంగారెడ్డి, కృష్ణ, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్లను త్వరగా రిపేర్ చేయించి ప్రజల దాహార్తి తీర్చండి

బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి



**పెబ్బేరు సెప్టెంబర్ 19 ప్రభాత సూర్య** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో త్రాగునీటి సమస్య లను పరిష్కారం చేయాలని బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి. ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పట్టణంలో మొత్తం 9 ఫిల్టర్ వాటర్ ప్లాంట్ లు ఉండగా అందులో రెండు మాత్రమే పని చేస్తున్నాయి. మిగతా 7 త్వరగా రిపేర్ చేసి పట్టణవాసులకు నీటి దాహాన్ని త్వరగా తీర్చాలి అన్నారు మిషన్ భగీరథ వాటర్ రావడం లేదు.గత ప్రభుత్వం టెండర్ లైన, అగ్రిమెంట్ అయిన వర్కులు కూడా మొదలు పెట్టలేదు . గత ప్రభుత్వంలోనే రోడ్ వెడల్పు లో దాదాపు 140 ఇండ్లు తొలగించడం జరిగింది, కానీ ఒకటి రెండు ఇండ్ల కోసం ఒక సైడ్ బీటి రోడ్ ని, ఆపడం వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు దీనికి నిధులు ఉండి కూడా ఎందుకు పనులు చేయలేకపోతున్నారు వనపర్తి రోడ్ విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి పిజెపి కాలువ పక్కల స్థలం గత ప్రభుత్వం కేటాయించిన ఇప్పటిదాకా మీరు నిర్వాహకులకు మీరు ఎందుకు ప్లాట్లు ఇవ్వడం లేదు అని అన్నారు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో చెత్త చెదారం తొలగించి వాటర్ ప్లాంటును ఏర్పాటు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పున్నా విశ్వరూపం మాజీ కౌన్సిలర్ పార్వతి శంకర్ నాయుడు శివశంకర్ గౌడ్ ఎండీ మాజీద్ సొప్పరి బీచుపల్లి ,శేఖర్ గౌడ్, మేకల ఎల్లయ్య, సాయిరెడ్డి, శాంతన్న, ద్యరంగుల శ్రీను, వీరబోజాచారి, సంతోష్, యాదగిరి గౌడ్, వేణు, బస్వరాజ్ గౌడ్, సంబు రాము, సహదేవుడు, సంబు ప్రకాష్, వసంత్, ఎర్రం సిద్దు, మన్యం,నరేష్, వెంకటేష్, అకిల్ చారి,బీసన్న, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# బివిఆర్ఐటి హ్యాకథాన్ 2025లో 50 జట్లు జాతీయ స్థాయికి ఎంపిక

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19:** బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ లో సెప్టెంబర్ 18, 19 తేదీల్లో నిర్వహించిన స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్-2025 ఘన విజయంతో ముగిసింది. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ డాక్టర్. కె. లక్ష్మీ ప్రసాద్, కళాశాల మేనేజర్ బాపిరాజు, విభాగాధిపతులు, అధ్యాపకులు సమక్షంలో ప్రారంభించారు. ఈ రెండు రోజుల హ్యాకథాన్‌లో మొత్తం 362 జట్లు, 62 హార్డ్‌వేర్, 300 సాఫ్ట్‌వేర్ జట్లు తమ వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించాయి. హార్డ్‌వేర్ విభాగం భౌతికరూపంలో 18వ




తేదీన, సాఫ్ట్‌వేర్ విభాగం ఆన్‌లైన్‌లో 19వ తేదీన నిర్వహించబడింది. విద్యార్థులు స్మార్ట్ ఆటోమేషన్, గ్రీన్ టెక్నాలజీ, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఆరోగ్యరంగ టెక్నాలజీ, విపత్తు నిర్వహణ వంటి విభిన్న సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అందించారు. సివిల్, ఈఈఈ, మెకానికల్, ఈసీఈ, పీహెచ్ఈ, బిఎమ్ఈ, కెమికల్, సిఎస్ఈ, ఐటీ, ఏఐడీఎస్ విభాగాల అధ్యాపకులు జ్యూరీ సభ్యులుగా వ్యవహరించి అన్ని జట్ల ప్రదర్శనలను నిష్పాక్షికంగా పరిశీలించారు. మొత్తం 362 జట్లలో 50 ఉత్తమ జట్లు షార్ట్‌లిస్ట్ చేయబడ్డాయి. ఈ ఎంపికైన జట్లకు జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025 లో పాల్గొనే అవకాశం లభించనుంది. ఈ హ్యాకథాన్ విద్యార్థుల్లో సాంకేతిక సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, దేశానికి అవసరమైన వినూత్న పరిష్కారాలను ఆవిష్కరించే దిశగా ప్రోత్సహించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి డా.యు గనేష్ నాయుడు కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, శ్రీనివాసరావు ఐ ఐ సి కన్వీనర్ గా సహకరించారు. డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఏ ఓ మరియు అన్ని విభాగాధిపతులు ఈ కార్యక్రమ విజయానికి ముఖ్య కారణమని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగ అధిపతులు, డీన్స్, ఫాకల్టీ మెంబర్స్, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల మేనేజర్ శ్రీ బాపిరాజు, సురేష్, ఏఓల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

## చాలీ చాలని జీతాలతో మేము బతకలేము

1300 స్పాట్ బిల్లింగ్ కార్మికుల బాధలు చూడండి





**పెబ్బేరు సెప్టెంబర్ 19 ప్రభాత సూర్య** చాలీచాలని జీతభత్యాలతో మేము బ్రతకలేము అని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎండి మాసూమ్. ఉపాధ్యక్షులు సంపత్ కుమార్ కోశాధికారి దశరథం .వనపర్తి . గారికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు జిల్లా అధ్యక్షుడు మాసూమ్ మాట్లాడుతూ కంపెనీ స్పాట్ బిల్లింగ్ కార్మికులకు ఇచ్చిన సెమీ స్కిల్డ్ ఆర్డర్ కాపీ కంపెనీలో 1300 మంది కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు గత 20 సంవత్సరాల నుండి కాంట్రాక్టుల ద్వారా పీస్ రేట్ పద్ధతిన స్పాట్ బిల్లింగ్ చేయుచున్నాము మేము బిల్లింగ్ ఉన్నన్ని రోజులు కష్టపడితే మాకు వచ్చే జీతము రూలర్ ఏరియాలో ఐదువేల రూపాయలు మాత్రమే వస్తాయి టౌన్ ఏరియాలో ఏడు వేల రూపాయలు మాత్రమే వస్తాయి ఎలా బతకాలి ఇంకా దీనికి తోడు స్పాట్ బిల్డింగ్ రోజులు తగ్గించడం వలన ఇంకా జీతం తగ్గిపోయి మా కుటుంబాలను. పోషించలేని పరిస్థితి ఉంది అని అన్నారు.కంపెనీలో సెమీ స్కిల్డ్ ఆర్డర్ కాపీ ఇచ్చి 1300 కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు మా కార్మికులని ఆదుకొని ఎడల స్వచ్ఛందంగా విధులు నుండి బహిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాము అని ప్రభుత్వాని డిమాండ్ చేశారు

# ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని ఖీసందర్శించిన తహసీల్దార్

-విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి..
-చౌటుప్పల్ తహసీల్దార్ వీరబాయి





**చౌటుప్పల్. సెప్టెంబర్ 19. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండల కేంద్రం, లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాల బాలికల వసతి గృహాన్ని చౌటుప్పల్ తహసిల్దార్ వీరాబాయి శుక్రవారం తనిఖీ, రాత్రి బస కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. వసతి గృహంలోని విద్యార్థినీలకు రాత్రి తయారు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను, వంటగదులను, విద్యార్థుల వసతి గదులను, స్టోర్ రూమ్, బాలికలకు వండించే బియ్యాన్ని, ఇతర ఆహార పదార్థాలను, కూరగాయలు వంటి వాటిని పరిశీలించారు. రోజు భోజనం ఎలా ఉంటుందని,ఎలా చదువుకుంటున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో అన్ని వసతులు చక్కగా ఉన్నాయని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం హాస్టల్లో బాలికలు ఏర్పాటుచేసిన బతుకమ్మ ఆటపాటల కార్యక్రమంలో వారు విద్యార్థినీలతో కలిసి బతుకమ్మ ను ఆడారు. అనంతరం హాస్టల్ లో నిద్ర చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేర్ టేకర్ మల్లిక, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తులు జప్తు

: మాధురి, అదనపు కలెక్టర్.

ఖరీఫ్ 2024 -25 2024-25 రబీ సీజన్ సిఎంఆర్ పూర్తి చేయని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టం అమలు.

పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దార్లు, రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమీక్ష.



**ప్రభాత సూర్య సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19:** జిల్లాలో సీఎంఆర్ అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ను అమలుచేసి ఆస్తులు జప్తు చేయాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో ఖరీఫ్ 2024-25 2024-25 రబీ సీజన్లకు సంబంధించి సీఎంఆర్ (కస్టమ్ బిల్లింగ్ రైస్) సరఫరాలపై పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దార్ లు,రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడారు. జిల్లాలో సీఎంఆర్ అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ను కఠినంగా అమలు చేయాలని పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్లకు అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు . ఇప్పటివరకు డిఫాల్ట్ మిల్లర్ల పై తీసుకున్న చర్యలు వాటికి సంబంధించిన బకాయిల మొత్తం ఇప్పటికీ రికవరీ చేసిన వివరాలను ఒక్కో మిల్లు వారిగా అదనపు కలెక్టర్ సమీక్ష జరిపారు. డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తులను జప్తు చేయడంతో పాటు అవసరమైతే వాటిని వేలం చేసి సీఎంఆర్ ధాన్యం నిధులు రాబట్టేలా చర్యలు చేపట్టాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎంఆర్ నిధులు పూర్తిస్థాయిలో రికవరీ కావడం తప్పనిసరి అని ఈ ప్రక్రియలో ఇటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. ఇకపై ప్రతి వారం ప్రతి డిప్యూటీ తహసిల్దార్ తమ పరిధిలోని రైసుమిల్లర్ల నుండి సీఎంఆర్ రికవరీ పై సమీక్ష నిర్వహించి ప్రగతి నివేదికను అందజేయాలని ఆదేశించారు. రానున్న ఖరీఫ్ సీజన్ 2025 - 26 కు సంబంధించి రైస్ మిల్లర్లు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. సమయానికి సీఎంఆర్ డెలివరీలో పూర్తిచేసి ప్రభుత్వ నిధులను రక్షించే విధంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , డి సి ఎస్ ఓ బాలసరోజ , పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దారులు జిల్లాలోని రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## వంద ఫీట్ల రోడ్డు సమస్యకు పరిష్కారం చూపాలి

బీఆర్ఎస్ నాయకులు బ్యాగరీ విష్ణు






**గండిపేట్, : సూర్య ప్రతినిధి** వంద ఫీట్ల రోడ్డు సమస్యకు పరిష్కారం చూపాలని బీఆర్ఎస్ నాయకులు బ్యాగరీ విష్ణు అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు నార్సింగి మున్సిపాలిటీలో పర్యటించారు. గత 20 సంవత్సరాల నుంచి ఈ రోడ్డు ప్రమాదంలో ఎందరికో గాయాలు కాగా మరికొందరు మృతి చెందారన్నారు. అయినప్పటికీ ఈ రోడ్డు సమస్య తీరడం లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు వన్ సైడ్ రోడ్ దగ్గరుండి వేయించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఈ రోడ్డు వైపు కన్నెత్తి చూడని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇంకెప్పుడు ఈ సమస్యను పరిష్కరించడం లేదన్నారు. ఇంకా ఎన్నిరోజులు ఈ రోడ్డు సమస్యతో గాయాలపాలు అవుతున్న ప్రాణాలే పోతున్నా ఎమ్మెల్యేకు పట్టడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను తక్షణమే పట్టించుకొని ఈ రోడ్డు సమస్య తీర్చకుంటే రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ధర్నాకైనా వెనక్కి తగ్గేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, బక్కని సాయి, ఎరుకలి కృష్ణ, హనుమాన్, గబ్బర్ సింగ్, శేఖర్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బి విఆర్ఐటీ లో "ఇమాజిన్ జపాన్" పెయింటింగ్ పోటీలు



**ప్రభాత సూర్య ప్రతినిధి సంగారెడ్డి సెప్టెంబర్ 19:** జపాన్ కల్చర్‌ని ప్రతిబింబిస్తూ.. "ఇమాజిన్ జపాన్" పెయింటింగ్ పోటీలను నర్సాపూర్ బీవీఆర్ఐటీ లొ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రాడ్యుయేట్ స్టడీ అబ్రాడ్ సెంటర్ మరియు జపనీస్ భాషా విభాగం సంయుక్తంగా నిర్వహించాయి. మొత్తం 67 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొని, జపాన్ సంస్కృతి, సంప్రదాయాలు, ఆవిష్కరణలను తమ కళాత్మక సృజనాత్మకతతో కాన్వాస్‌పై చిత్రించారు. ఈ కార్యక్రమానికి జపాన్ నుండి ప్రముఖులు ప్రొఫెసర్ డా. యుకియో నాగనో, సాగా యూనివర్సిటీ, జపాన్, ప్రత్యేక ప్రొఫెసర్ డా. షుచి టోరి, కురుమే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, జపాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి సమక్షం విద్యార్థులకు మరియు అధ్యాపకులకు జపాన్ విద్యాసంబంధ అంశాలు, సంస్కృతిపై మరింత లోతైన అవగాహన కల్పించారు. ఇమాజిన్ జపాన్ పెయింటింగ్ పోటీని నిర్వహించడం వెనుక ప్రధాన లక్ష్యం, జపాన్‌లోని ఉన్నత విద్య, సంస్కృతి మరియు సంప్రదాయాలపై అవగాహన, గౌరవం పెంపొందించడం అని అన్నారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు జపాన్ జీవితంలోని వివిధ అంశాలైన అందమైన ప్రదేశాలు, సాంస్కృతిక కట్టడాలు, సంప్రదాయాలు మరియు ఆధునికతను తమ చిత్రాలలో వారి కళా నైపుణ్యాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ కె. లక్ష్మీ ప్రసాద్ మాట్లాడారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్య అవకాశాలు మరియు సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేదుకు తమ కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. విశాల దృష్టి కల మా శ్రీ విష్ణు విద్య సంస్థల చైర్మన్ శ్రీ కే వి విష్ణు రాజు ఉన్నత మైన ఆలోచనలకు ఈ కార్యక్రమం ఒక ఉదాహరణ అని చెప్పారు "ఇమాజిన్ జపాన్" పెయింటింగ్ పోటీకి వచ్చిన స్పందన పట్ల మేము చాలా సంతోషిస్తున్నాం అని డా. కె. లక్ష్మీ ప్రసాద్, డైరెక్టర్, బీవీఆర్ఐటీఎన్ అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రపంచ దృక్పథాన్ని పెంచడానికి మరియు సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడానికి చాలా ముఖ్యమైనవి అని అన్నారు. ఈ పోటీ కళాత్మక వ్యక్తీకరణకు ఒక వేదికగా నిలవడమే కాకుండా, ప్రపంచ దృక్పథాన్ని ప్రోత్సహించడం మరియు విద్యార్థులకు మంచి అనుభవాలను అందించాలనే బీవీఆర్ఐటీ నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్య సంస్థల డీన్ డా. రాజు ఏడ్ల, జీఎస్ఏసీ నుంచి కె. ప్రణీత మరియు జపనీస్ భాషా ఉపాధ్యాయురాలు లవీనా అరోరా ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగ అధిపతులు, డీన్స్, ఫాకల్టీ మెంబర్స్, వివిధ రాష్ట్రాల, ప్రఖ్యాత యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాల ల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల మేనేజర్ బాపిరాజు, సురేష్, ఎఓ ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

# ప్రధాని మోడీ దేశాభివృద్ధికి నిరంతరం కృషి





రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి




**గండిపేట్, : సూర్య ప్రతినిధి** ప్రధాని మోడీ దేశాభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోడీ జన్మదిన ఉత్సవాలలో భాగంగా డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మీ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం సాయి గ్రామర్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికసిత్ భారత్, ఆత్మ నిర్భర్ భారత్, ఆపరేషన్ సిందూర్ అంశాలపై స్కూల్ విద్యార్థులచే డ్రాయింగ్ కాంపిటీషన్ ద్వారా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందించి వారిని అభినందించారు. అదే విధంగా కార్పొరేటర్ గారు ఆపరేషన్ సిందూర్, ఆత్మనిర్భార్ భారత్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ భారతదేశం పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర అనే పేరుతో దాడులు నిర్వహించి పాకిస్తాన్లోనూ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లోను ఉగ్రవాదం మౌలిక సదుపాయం లక్ష్యంగా చేసుకుందన్నారు. దాడికి ప్రతి స్పందనగా జరిగాయి. ఆ దాడి చేసిన వారికి పాకిస్తాన్ మద్దతిస్తుందని భారతదేశం ఆరోపించింది. ఆపరేషన్ సింధూర ద్వారా మన దేశ ప్రియతమ ప్రధాన నరేంద్ర మోడీ గారు పాకిస్తాన్ భూభాగంలోకి ప్రవేశించి ఉగ్రస్తావరాలను ధ్వంసం చేసిందని ఇది మన ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా దేశ మొత్తం గర్వపడే విజయాన్ని అందించిన నరేంద్ర మోడీ అన్నారన్నారు. అదేవిధంగా ఆయన కోవిడ్ మహమ్మారి సమయంలో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధాన చట్టం ఇది భారతదేశంలో ఆర్థిక స్వయం సమృద్ధిని ప్రోత్సహించడం మరియు భావ్యవనరులపై ఆధారపడటాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకొని చొరవ, దేశీయ తయారీని మెరుగుపరచడం ఆర్థిక స్థితిస్థాపకను పెరుగుపరచడం, ప్రపంచ సరఫరా గొలుసులలో భారతదేశం భాగస్వామ్యాన్ని పెంచడం కోసం విస్తృత సృష్టిని వివరిస్తుందన్నారు. జాతీయ భద్రత పేదరిక నిర్మూలన మరియు డిజిటల్ ఇండియా చొరవ చుట్టూ ఉన్న చర్చలలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 2014 ఉపయోగించారన్నారు. కోవిడ్ 19 మహమ్మరికి ప్రతిస్పందనగా భారతదేశం యొక్క ఆర్థిక ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించినప్పుడు దీనికి సమానమైన హిందీ పదబంధం ఆత్మనిర్బల్ భారత్ స్వావలంబన భారతదేశ ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. ఆత్మ నిర్వర్భారత్ ఇండియా, లోకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు స్వదేశీ ఉద్యమ సమయంలో మహాత్మాగాంధీ చేసిన ప్రయత్నాల నుండి స్వీకరించబడ్డాయని పేర్కొన్నారు. స్వతంత్రానికి పూర్వం మరచిపోయినా ఆకాంక్షలు ఇప్పుడు పునరుద్ధరించి వికసిత్ భారత్ ఆత్మ యొక్క ప్రధాన లక్ష్యాలని అన్నారు. ఆర్థిక అభివృద్ధి సామాజిక పూర్వకతి పర్యావరణ సుస్థిరత, సుపరిపాలన అనేక అంశాలపై దార్శనికత దృష్టి సారిస్తుందన్నారు. విక్షిత్ భారత్ వాయిస్ ఆఫ్ యూత్ వంటి కార్యక్రమాల ద్వారా యువతను భాగస్వామ్యం చేసి వారి వినూత్న ఆలోచనలు ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తుందని ప్రజాముకంగా తెలియజేసి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్, మాజీ డివిజన్ అధ్యక్షులు అడికి జనార్ధన్, మహిళా మోర్చా నాయకులు ధనలక్ష్మి, తిరుపతమ్మ, జయంతి, భాగ్య, అంజమ్మ, లక్ష్మి, ప్రభావతి, పూజ, ఆండాలు, బుచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, మన్మోహన్ రెడ్డి, బొల్లా రామకృష్ణ, రాజ్ ప్రభుదాస్ కుమార్, రామారావు, శేఖర్, అవినాష్, రమేష్ రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ చారి, స్కూల్ యాజమాన్యం స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన ఆర్డిఓ వి.శేఖర్ రెడ్డి



**చౌటుప్పల్. సెప్టెంబర్ 19. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండల కేంద్రం, అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలోని మైనార్టీ గురుకుల పాఠశాల వసతి గృహాన్ని చౌటుప్పల్ ఆర్డీవో వి శేఖర్ రెడ్డి రాత్రి బస కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులకు తయారు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. పాఠశాల పరిసర ప్రాంతాలను, వంటగదులను, విద్యార్థుల తరగతి గదులను, స్టోర్ రూమ్, విద్యార్థులకు వండించే బియ్యాన్ని, ఇతర ఆహార పదార్థాలను, కూరగాయలు, మరుగుదొడ్లు, విద్యార్థుల డార్మెంటరీ రూమ్స్ వంటి వాటిని పరిశీలించారు. రోజు భోజనం ఎలా ఉంటుందని,ఎలా చదువుకుంటున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో అన్ని వసతులు చక్కగా ఉన్నాయని,చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు అందుతున్న వసతులను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. పలు తనిఖీ చేశారు. విద్యార్థులకు చక్కటి విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం హాస్టల్ లో విద్యార్థులతో కలిసి నిద్ర చేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి సారిస్తాం

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎంతదూరమైనా పని చేస్తానని వివరించారు. మున్సిపల్ ప్రత్యేక అధికారి, మున్సిపల్ కమిషనర్ ల ఆధ్వర్యంలో మణికొండ మున్సిపాలిటీలో మొత్తంగా రూ.648 లక్షలతో వివిధ కార్యక్రమాలను ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో వార్డు 1 హెచ్ఐజీ చిత్రపురి కాలనీలో రూ.67 లక్షలతో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ ను ప్రారంభించారు. హెచ్ఐజీ డూప్లెక్స్ చిత్రపురికాలనీలో రూ.15 లక్షలతో ఏర్పాటుచేసిన పార్క్ ను ప్రారంభించారు. వార్డు 1, 2 లో చిత్రపురి కాలనీలో రూ.140 లక్షలతో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించారు. వార్డు 8 అల్కాపూర్ రోడ్డు నెంబర్ -30 లో రూ.33 లక్షలతో ఏర్పాటు చేసిన బీటీ రోడ్డును ప్రారంభించారు. వార్డు 8 ఆల్కాపూర్ రోడ్డు నెంబర్ -24 రాయల్ క్యాస్టిల్ లో రూ.60 లక్షలతో ఏర్పాటు చేసిన యూజీడీ పైప్లైన్, సీసీ రోడ్డుని ప్రారంభించారు. వార్డు 8 లో స్పోర్ట్స్ పార్కు, వివిధ రోడ్డులలో డెవలప్మెంట్ పనులకు రూ.150 లక్షలతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. వార్డు 8 లో ఆల్కాపూర్ రోడ్ నెంబర్ 7, 27 లో రూ.43 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. వార్డు 9 లో పార్క్-2 లో రూ.40 లక్షలతో డెవలప్మెంట్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గోల్డెన్ టెంపుల్ నుండి గౌతమ్ మోడల్ స్కూల్ వరకు ఆర్‌సీసీ సెంట్రల్ మీడియన్, వైస్సార్ కాలనీ, హుడాకాలనీ, అల్కాపూర్ 1 లో మీడియన్ పనులకు రూ.50 లక్షలతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. వార్డు 7 లో వెంకటేశ్వర కాలనీలో రోడ్డు పనులకు రూ.50 లక్షలతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, ఆల్ కాలనీ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు గిరిధర్, కార్యదర్శి రవీందర్ రెడ్డి, మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు జితేందర్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మి శ్రీ, ఏర్పుల కుమార్, శ్రీరాములు, మేనేజర్ శ్రీధర్, డిప్యూటీ ఈఈ శివ సాయి, సంజయ్, మాజీ కౌన్సిలర్లు మాజీ కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కత్తితో పొడిచి భర్తను హతమార్చిన భార్య



**గండిపేట్, : సూర్యా ప్రతినిధి** భర్త వేధింపులు భరించలేక భార్య భర్తను కత్తితో పోడిచి చంపిన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అస్సాం నుంచి బతుకుదెరువు కోసం వచ్చిన భరత్ బరోడా, కృష్ణ జ్యోతి బరోడాలు నగర శివారులోని కోకాపేట్‌లో జీవనం సాగిస్తున్నారు. కాగా భర్త నిరంతరం వేధింపులకుగురి చేస్తుండటంతో విసుగు చెందిన మహిళ భర్తపై కత్తితో దాడి చేసింది. దీంతో ఆమె భర్త రక్తపు మడుగులో అపాస్మారక స్థితిలో పడిపోయాడు. భర్త కేకలు విని స్థానికులు లోపలకు వచ్చారు. రక్తపు మడుగుల్లో పడి ఉన్న భర్త ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. కాగా గాయలకుగురైన భరత్ బరోడా ఆసుపత్రిలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నార్సింగి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందితురాలిని అదుపులోకితీసుకొని కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నీటి వినియోగ లెక్కల్లేవ్

-మొదటిపేజీ తరువాయి

చూపించింది. దీంతో ఏ ప్రాజెక్టు కింద ఎంత ఆయకట్టు ఉందో, ఎంత నీటిని వినియోగిస్తున్నామో రాష్ట్రం వద్ద లెక్కల్లేవు. అందుకే ఆ లెక్కలు తయారు చేయాలని అధికారులను ఆదేశించాం. అది పూర్తయితేనే తెలంగాణకు మిగిలిన నీటి వాటా ఎంతో తెలుస్తుంది. ఆ మిగిలిన నీటి వాటాను వినియోగించుకునేలా తుమ్మిడిహెట్టి వంటి ప్రాజెక్టులను చేపడతాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణంపై మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. ఇక కృష్ణాలోనూ పరీవాహకం ఆధారంగా 904 టీఎంసీలను కోరుతున్నామని.. అందులో నికర, వరద, మిగులు జలాలన్నీ కలిపి ఉన్నాయని సీఎం వివరించారు.

**'కాళేశ్వరం'పై సీబీఐ విచారణకు జాప్యం ఎందుకు?**

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం సీబీఐని కోరినా కేంద్రం ఎందుకు జాప్యం చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 'కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు ఇస్తే 48 గంటల్లో తేలుస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గతంలో ప్రకటించారు. కానీ ఇంతకాలం అవుతున్నా కనీసం ఎఫ్‌ఐఆర్ ఎందుకు నమోదు చేయట్లేదు? ప్రాజెక్టు లోపాల్లో కుట్రదారులెవరో తేల్చాల్సి ఉన్నా, సమగ్ర విచారణ జరగాల్సి ఉన్నా కేంద్రం ఎందుకు జాప్యం చేస్తోంది? విచారణ జరగకుండా కేటీఆర్ ఆపుతుంటే దానికి కిషన్‌రెడ్డి సహకరిస్తున్నారు. వాళ్లిద్దరి మధ్య అంత అవినాభావ సంబంధం ఉంది'అని సీఎం ఆరోపించారు.

**హైకోర్టు చెప్పినట్లుగా ఈ నెలాఖరులోగా 'స్థానికం'కష్టసాధ్యం..**

స్థానిక సంస్థల ఎన్నికలను హైకోర్టు విధించిన ఈ నెల 30లోగా నిర్వహించడం కష్టసాధ్యమని.. దీనిపై ఎలా ముందుకెళ్లాలో న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన మూడు బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపాం. బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 90 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పింది. ఆ అధికారం సుప్రీంకు ఉందా? అని రాష్ట్రపతి సుప్రీంకు రెఫరెన్స్ ఇచ్చింది. ఆ రెఫరెన్స్‌పై సుప్రీం తీర్పు రిజర్వ్ చేసింది. ఆ తీర్పు వచ్చే వరకు స్థానిక సంస్థలపై నిరీక్షిస్తాం. ఆ తర్వాతే తదుపరి కార్యాచరణ చేపడతాం'అని సీఎం రేవంత్ తెలిపారు.

**కేసీఆర్, ఎల్ అండ్ టీ తప్పులకు ప్రజలపై భారమా?**

హైదరాబాద్ మెట్రో విస్తరణలో ఎల్ అండ్ టీ సంస్థ తీరును ముఖ్యమంత్రి తప్పుపట్టారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ సహకరించాలని.. లేకపోతే ప్రభుత్వపరంగా ఏం చేయాలో ఆలోచిస్తామన్నారు. 'మెట్రో విస్తరణలో భాగంగా 76 కి.మీ. కనెక్టివిటీ జరగాలి. ఇది పూర్తి కావాలంటే ఎల్ అండ్ టీతో ఒప్పందం చేసుకోవాలని కేంద్రం షరతు పెడుతోంది. కానీ మెట్రోతో మాకు నష్టాలు వస్తున్నందున కొత్త పనులు చేయలేమని ఎల్ అండ్ టీ అంటోంది. కేసీఆర్, ఎల్ అండ్ టీ చేసిన తప్పిదాలు, భూసేకరణలో జాప్యం వల్ల రూ. 13 వేల కోట్లుగా ఉన్న అంచనా వ్యయం కాస్తా రూ. 20 వేల కోట్లకు పెరిగింది. వాళ్లు చేసిన తప్పిదాలకు రాష్ట్ర ప్రజలు భారం భరించాలా? ఈ విషయంలో ప్రభుత్వాన్ని ఎల్ అండ్ టీ డిక్టేట్ చేయజాలదు'అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ కోసమే యూరియా డ్రామా...**

రాష్ట్రానికి సరిపడా యూరియా ఇవ్వకుండా కేంద్రం రాష్ట్రంపై కక్ష సాధిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 'రాష్ట్రానికి సీజన్‌లో 9.8 లక్షల టన్నుల యూరియా అవసరం ఉంది. కానీ 2 లక్షల టన్నుల యూరియాను కేంద్రం సరైన సమయానికి సరఫరా చేయలేదు. ఈ విషయంలో బీఆర్ఎస్‌కు తిరిగి జీవం పోసేలా బీజేపీ డ్రామాలాడింది. ఇదే అదునుగా బీఆర్ఎస్ ప్రజల్లో యూరియా లేదని ఒక అస్థిరతను సృష్టించడం.. రైతులు ఎక్కువగా కొనుగోళ్లు చేయడంతో సమస్య పెద్దదైంది. బీఆర్ఎస్‌ను నిలబెట్టేందుకు కేంద్రం రైతులకు నష్టం చేస్తోంది'అని సీఎం ఆరోపించారు.

**కండువాలు కప్పితే పార్టీ మారినట్లు కాదు..**

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై సుప్రీం తీర్పునకు అనుగుణంగా నడుచుకోవాలని స్పీకర్‌కు సూచించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. అయితే పార్టీ కండువాలు కప్పుకున్నంత మాత్రాన ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు కాదన్నారు. 'కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు. నేను ఈరోజు ఎంతో మందికి కండువాలు కప్పాను. వారికి కప్పిన కండువా ఏదో వారికే తెలియదు. ఎవరి ఇంటికి వెళ్తే ఏం భోజనం పెడతారో ముందే తెలియదు కదా? బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల్లోంచి ప్రతి నెలా రూ. 5 వేలు ఆ పార్టీ ఫండ్‌కు వెళ్తున్నాయి. తమ పార్టీకి 37 మంది ఎమ్మెల్యేల బలం ఉంది కాబట్టి ఆ మేరకు సమయం కేటాయించాలని అసెంబ్లీలో హరీశ్‌రావు ఆన్ రికార్డుగా చెప్పారుగా'అని సీఎం గుర్తుచేశారు.

**బీఆర్ఎస్‌లో ఆస్తుల గొడవతో కాంగ్రెస్‌కు సంబంధం లేదు..**

బీఆర్ఎస్‌లో కవిత ముసలం పుట్టిందని సీఎం అన్నారు. వేలాది మందిని పొట్టన పెట్టుకున్న పాపం ఊరికే పోదు కదా? అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావులు కలిసి కవితపై మూకుమ్మడిగా దండయాత్ర చేస్తున్నారని.. అయితే ఈ ఆస్తుల గొడవతో తమ పార్టీకి సంబంధం లేదన్నారు.

**మావోలతో చర్చించాలి..**

కేంద్రం మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు ముందుకు రావాలని సీఎం రేవంత్ సూచించారు. ఉగ్రవాదులతోపాటు దాయాది దేశమైన పాకిస్తాన్‌తో చర్చలు జరుపుతున్న కేంద్రం.. మావోయిస్టులతో చర్చిస్తే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. వాళ్లూ ఈ దేశ ప్రజలే కదా.. మన అక్కాతమ్ముళ్లే కదా అని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

న్యూఢిల్లీ:

తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తామని.. పెట్టుబడులకు పూర్తి భద్రత ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్త నగరం 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని గొప్పగా నిర్మిస్తున్నామని తెలిపారు. భావితరాలకు అవకాశాలు సృష్టించడమే తమ ఆలోచన అన్నారు. దేశంలోనే కొత్త రాష్ట్రమైన తెలంగాణ, హైదరాబాద్‌కు గొప్ప చరిత్ర ఉందని చెప్పారు. శుక్రవారం ఢిల్లీలోని హోటల్ తాజ్ ప్యాలెస్‌లో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా (పీఏఎఫ్ఐ) 12వ వార్షిక సదస్సుకు రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ఏడాది డిసెంబర్ 9న ఆవిష్కరించనున్న 'తెలంగాణ రైజింగ్%–%2047'విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచిన అంశాల గురించి సీఎం రేవంత్ పారిశ్రామికవేత్తలకు వివరించారు. అలాగే 30 వేల ఎకరాల్లో నిర్మించనున్న భారత్ ఫ్యూచర్ సిటీ ఉద్దేశాలతోపాటు ఇటీవల ఏర్పాటు చేసిన స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ గురించి తెలియజేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు లక్ష్యాల గురించి వివరించారు.

**తెలంగాణలో 'ట్రంప్'ను ప్రజలు పక్కనబెట్టారు...**

'అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలతో అమెరికాకే ఎక్కువగా నష్టం. ట్రంప్ ఒకరోజు ప్రధాని మోదీని స్నేహితునిగా అభివర్ణిస్తారు. మరో రోజు అడ్డగోలుగా సుంకాలు వేస్తారు. తెలంగాణలో ఒక ట్రంప్ (మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి) ఉండేవాడు. ఆయన్ను తెలంగాణ ప్రజలు పక్కనపెట్టారు. రాత్రి వచ్చిన ఆలోచనను తెల్లారే అమలు చేయడం సాధ్యం కాదు'అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

**న్యూజెర్సీ గవర్నర్‌తో భేటీ...**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యూజెర్సీ గవర్నర్ ఫిలిప్ డి.మర్ఫీతో భేటీ అయ్యారు. విద్య, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్ (సినిమా రంగం), మౌలిక వసతులు (మెట్రో... పట్టణ రవాణా), మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాల గురించి ఆయనకు తెలియజేశారు. తెలంగాణ రైజింగ్%–%2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ఐటీ, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. న్యూజెర్సీ రైల్ అథారిటీ ద్వారా హైదరాబాద్ పట్టణ, ప్రజారవాణా రంగాలకు, తెలంగాణ రైజింగ్%–%2047 లక్ష్యానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని సీఎం రేవంత్‌కు మర్ఫీ హామీ ఇచ్చారు.

**దావోస్‌కు రావాలని సీఎంకు డబ్ల్యూఈఎఫ్ చీఫ్ ఆహ్వానం..**

వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) అధ్యక్షుడు బోర్డ్ బ్రేండేతోనూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రైజింగ్%–%2047కు మద్దతిస్తామని సీఎంకు తెలియజేశారు. వచ్చే ఏడాది దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సదస్సుకు విచ్చేయాలని రేవంత్‌ను ఆహ్వానించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసే విషయమై చర్చించేందుకు త్వరలో హైదరాబాద్‌కు వస్తానని హామీ ఇచ్చారు.

**ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ముందుకొచ్చిన అమెజాన్**

అమెజాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ (పబ్లిక్ పాలసీ) చేతన్ కృష్ణస్వామితో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమై పలు అంశాలపై చర్చించారు. తెలంగాణలో మహిళా పారిశ్రామికవేత్తలు వారి ఉత్పత్తులను 'కళాకార్'కార్యక్రమం కింద మార్కెటింగ్ చేసుకొనేందుకు ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా చేతన్ హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాద్‌లో గిగ్ వర్కర్ల కోసం 100 విశ్రాంతి కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్నారు. తెలంగాణకు చెందిన చిన్న, మధ్యతరహా సంస్థల విక్రయదారులు వారి ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసుకొనే విషయంలో తోడ్పాటు అందిస్తామన్నారు. మరోవైపు గోద్రెజ్ సంస్థ ప్రతినిధులతోనూ సీఎం భేటీ అయ్యారు. ఈ భేటీలో జెర్సీ క్రీమ్ బ్రాండ్ కింద రూ. 200 కోట్లకుపైగా పెట్టుబడితో కొత్త డెయిరీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు గోద్రెజ్ ప్రతినిధులు సుముఖత వ్యక్తం చేశారు.

# డివిజన్ల భేటీలు.. నేతలకు బాధ్యతలు

హైదరాబాద్

బిహార్ శాసనసభ ఎన్నికలతోపాటు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ అంచనా వేస్తోంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఏర్పడిన ఖాళీతో నవంబర్‌లో ఎన్నిక జరుగుతుందని పార్టీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో గెలుపును ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న బీఆర్ఎస్ ఉప ఎన్నిక దిశగా పార్టీ కేడర్‌ను సన్నద్ధం చేయ డంపై దృష్టి సారించింది. ఇప్పటికే డివిజన్ల వారీగా పార్టీ ఇన్‌చార్జ్‌లను నియమించిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఆరు మున్సిపల్ డివిజన్ల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాహక భేటీలు నిర్వహిస్తున్నారు. బతుకమ్మ పండుగ ప్రారంభమయ్యేలోపు పోలింగ్ బూత్‌ల వారీగా ఇన్‌చార్జ్‌లను నియమించాలని కేటీఆర్ ఆదేశించారు. మైనారిటీ ఓటర్లకు చేరువయ్యేందుకు డివిజన్ల వారీ గా కమిటీలు కూడా ఏర్పాటు చేశారు. పట్టణ ప్రాంతాల్లో 'ఓట్ చోరీ'ఎక్కువ మొత్తంలో ఉంటోందనే అనుమానంతో ఓటరు జా బితాలోని ప్రతీ ఓటరు పూర్వాపరాలను పరిశీలించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతీ వందమంది ఓటర్లకు ఒకరు చొప్పున సమన్వయకర్తను నియమించడంపై కసరత్తు జరుగుతోంది.

**నిరంతర సర్వేలతో మదింపు**

ఉప ఎన్నికలో సొంత పార్టీ బలంతోపా టు ప్రధాన రాజకీయ పక్షాలు కాంగ్రెస్, బీజేపీ బలాబలాలను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు బీఆర్ఎస్ క్రమానుగత సర్వేలు నిర్వ హిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎవరనే అంశంపై నిర్వహించిన అంతర్గత సర్వేలో మాగంటి సునీత అభ్యర్థిత్వం వైపు మొగ్గు చూపారు. ఈ నేపథ్యంలో సునీత అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ దసరా తర్వాత ప్రకటించనున్నా రు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన మాగంటి గోపీనాథ్ 43.94% ఓట్లు సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్‌కు 35.03%, బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డి 14.11%, ఎంఐఎం అభ్యర్థి ఫరాజుద్దీన్ 4.28% ఓట్లు సాధించారు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ సెగ్మెంట్‌లో కాంగ్రెస్‌కు 50,83%, బీజేపీకి 36.65%, బీఆర్ఎస్‌కు 10.43% ఓట్లు పోల య్యాయి. ఈ నేపథ్యంలో ప్రతీ ఓటును ఒడిసి పట్టేలా కార్యాచరణకు బీఆర్ఎస్ పదును పెడుతోంది.

**మాగంటి భార్య సునీతకే అవకాశం!**

దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య సునీత, ఆయన సోదరుడు వజ్రనాథ్, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి, రావుల శ్రీధర్‌రెడ్డి అభ్యర్థిత్వాలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరిశీలించారు. చివరకు మాగంటి భార్య సునీత అభ్యర్థిత్వానికే కేసీఆర్ మొగ్గు చూపడంతో క్షేత్రస్థాయిలో ఆమె చురుగ్గా పర్యటిస్తున్నారు. కేటీఆర్ అధ్యక్షతన జరుగుతున్న డివిజన్ల వారీగా పార్టీ సమావేశాల్లోనూ సునీత పాల్గొంటున్నారు. మాగంటి గోపీనాథ్ కుమార్తెలు అక్షర, దిశిర కూడా తల్లి వెంట డివిజన్లలో పర్యటిస్తూ సోషల్ మీడియాలోనూ చురుగ్గా వ్యవహరిస్తున్నారు. పార్టీ కేడర్‌ను ఉప ఎన్నిక దిశగా సన్నద్ధం చేయడంతోపాటు ఎన్నికల ప్రచారానికి నియోజకవర్గ పరిధిలోని ఆరు డివిజన్లకు పార్టీ ఇన్‌చార్జ్‌లను నియమించారు. ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు (రహమత్‌నగర్), పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి (యూసుఫ్‌గూడ), దాసోజు శ్రవణ్ (షేక్‌పేట) డివిజన్ ఇన్‌చార్జ్‌లుగా పనిచేస్తున్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్ (బోరబండ), ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి స్యుధీర్‌రెడ్డి (వెంగళరావునగర్), కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు (ఎర్రగడ్డ) డివిజన్ ఇన్‌చార్జ్‌లుగా పనిచేస్తున్నారు.

## ఎమ్మెల్యేలను దొంగిలించడం పెద్ద నేరం

హైదరాబాద్

ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడకపోవడం రాహుల్ గాంధీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని, ఆయనకు సిగ్గుశరం ఉంటే.. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రజాతీర్పు కోరాలని బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఓట్లచోరీ ఒక నేరమైతే, ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలను దొంగిలించడం అంతకంటే పెద్ద నేరమని, అది ప్రజాస్వామ్యాన్ని పట్టపగలు ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్‌స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఫిరాయింపు రాజకీయాలను అందరూ అసహ్యించుకుంటున్నారని, సరైన సమయంలో ఆపార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీల జాయింట్ వెంచర్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వమనీ, మోదీ ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ సవరణలను దేశంలో అందరి కంటేముందు తెలంగాణ ప్రభుత్వమే అమలు చేసిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలయినా ముస్లిం మైనార్టీకి చెందిన వ్యక్తికి మంత్రి పదవి కట్టబెట్టలేదని, ఓట్ల కోసం వచ్చే మంత్రులు, కాంగ్రెస్ నేతలను ముస్లింలు నిలదీయాలన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నిర్ణయిస్తుందని, అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్‌లో కాల్చివాత పెట్టాలన్నారు. మాగంటి గోపీనాథ్ సేవల్ని కొనసాగిస్తామని ప్రజలముందుకు వచ్చిన ఆయన సతీమణి సునీతమ్మను అందరూ ఆశీర్వదించాలని కోరారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తుపెంచి తెలంగాణ రైతాంగానికి మరణశాసనం రాస్తుంటే, సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 52 4అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే సీఎంకు ఏమాత్రం పట్టడంలేదని ఆయన అన్నారు

## పదవీ విరమణా? రాజీనామానా?

-మొదటిపేజీ తరువాయి

కొనసాగారు. బీఆర్ఎస్‌లో చేరే ఉద్దేశంతో స్వచ్ఛంద పదవీవిరమణ నోటీసు సమర్పించారు. అయితే ఐఏఎస్ అధికారుల స్వచ్ఛంద పదవీ విరమణ నియమాల మేరకు నోటీసు ఇచ్చిన మూడు నెలల్లో డీవోపీటీ ఆమోదం తప్పనిసరి. కానీ, వెంకట్రామిరెడ్డి ఎటువంటి రాజీనామా చేయలేదని, పదవీ విరమణ పత్రాలు తమకు అందలేదని నిర్ధారించింది. ప్రభుత్వ అధికారిగా కొనసాగుతున్న వ్యక్తి ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 6(1) ప్రకారం పోటీకి అనర్హుడు. వెంటనే అతన్ని అనర్హుడిగా ప్రకటిస్తూ.. ఎన్నిక రద్దు చేయాలి'అని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్‌సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. వాదనలు విన్న ధర్మాసనం.. పూర్తి వివరాలు తెలుసుకొని అదనపు అఫిడవిట్ వేయాలని చెబుతూ విచారణ వాయిదా వేసింది.

## అభివృద్ధి పనులపై వారంలోగా ప్రతిపాదనలు

-మొదటిపేజీ తరువాయి

ప్రాధాన్యం ముందే గుర్తించాలని, ఎక్కువ ప్రజా ప్రయోజనమున్న వాటిని తొలుత చేపట్టాలని మంత్రులు సూచించారు. హ్యామ్ రోడ్ల పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

## ముస్లింలకు ఆర్థిక భరోసా

-మొదటిపేజీ తరువాయి

లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సచివాలయంలో శుక్రవారం 'ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన', 'రేవంతన్నా కా సహారా.. మిస్కీనో కే లియే(పేదలకు రేవంతన్న సాయం)' అనే పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు పథకాలను ముస్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పథకాలు మైనార్టీల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాయని, పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని వెల్లడించారు. వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాథలు, అవివాహిత మహిళలు చిన్న వ్యాపారాలు మొదలుపెట్టి స్వయం ఉపాధి పొందేలా ఇందిరమ్మ యోజన తోడ్పడుతుందన్నారు. చిన్న వ్యాపారాలు ప్రారంభించడానికి రూ.50 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. 'రేవంతన్నా కా సహారా మిస్కీనో కే లియో' పథకం ద్వారా.. ఫకీర్, దూదేకుల వర్గాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష గ్రాంట్‌తో మోపెడ్(వాహనాలు)లను అందిస్తామని, దీంతో వారు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశముంటుందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చిన వెంటనే అమలు చేసే నాయకుడు అని, ఆయన దూరదృష్టి వల్లే ఈ పథకాలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ పథకాలకు ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించడం ముస్లిం మైనార్టీల పట్ల అంకితభావానికి నిదర్శనం అని చెప్పారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొద్దిరోజుల్లోనే ఇలాంటి కొత్త పథకాలు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

## యూరియా కోసం రైతుల తొక్కిసలాట

కారేపల్లి, అడవిదేవులపల్లి

యూరియా కోసం రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఖమ్మం జిల్లా కారేపల్లిలో 4 వేలకు మందికిపైగా పురుష, మహిళా రైతుల మధ్య శుక్రవారం తొక్కిసలాట చోటుచేసుకుంది. పది రోజుల నుంచి యూరియా సరఫరా ఆగిపోయింది. లారీల్లో లోడు వస్తోందన్న సమాచారంతో గురువారం రాత్రి 10 గంటల నుంచే రైతులు స్థానిక సొసైటీ కార్యాలయానికి తరలివచ్చారు. శుక్రవారం ఎస్సై బి.గోపి, పోలీసులు, వ్యవసాయ శాఖ, సొసైటీ కార్యాలయ సిబ్బంది చేరుకున్నారు. 4 వేల మందికి కూపన్లు ఇచ్చే విధంగా సొసైటీ కార్యాలయం ఏర్పాట్లు చేసింది. ఉదయం 7 గంటలకు కూపన్ల పంపిణీ ప్రక్రియ మొదలుపెట్టారు. కాసేపటికే రైతుల సంఖ్య విపరీతంగా పెరగడంతో ప్రాంగణం కిక్కిరిసిపోయింది. తమకంటే తమకని అందరూ పోటీపడటంతో టోకెన్లు ఇవ్వడం కష్టతరంగా మారింది. అధికారులు ఎక్కడికి వెళ్తే రైతులు అక్కడకి పరుగులు తీశారు. దీంతో మహిళా రైతులను సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో ఉంచి, పురుషులను ఒక కి.మీ. దూరంలో ఉన్న ఫంక్షన్‌హాల్‌కు తరలించారు. అక్కడ సైతం 4 ప్రదేశాలకు మార్చడంతో విసుగు చెందిన రైతులు అధికారులపై ఆగ్రహించారు. తమను గంటల తరబడి తిప్పుతారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తొక్కిసలాట, తోపులాటలు, వాగ్వివాదాలు చోటు చేసుకున్నాయి. ఘటనలో మండల వ్యవసాయాధికారి అశోక్‌కుమార్, పలువురు మహిళా రైతులు స్పృహతప్పి కిందపడటంతో స్వల్పంగా గాయపడ్డారు. వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో సొసైటీ సీఈఓ హనుమంతరావు, వ్యవసాయశాఖ విస్తరణాధికారులతో ఏసీపీ సమావేశం నిర్వహించారు. రైతుల పేర్లను పుస్తకాల్లో నమోదు చేసుకుని, వారి జాబితా, టోకెన్లు తయారు చేసి ఆయా గ్రామాలకు వెళ్లి ఇవ్వాలని, ఏ సమయానికి వచ్చి ఎరువులు తీసుకెళ్లాలో వారికి చెప్పాలని ఆదేశించారు. శుక్రవారం 890 బస్తాల యూరియా కేంద్రానికి రాగా దాన్ని శనివారం పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.


**గాయపడిన మహిళా రైతు చికిత్స పొందుతూ మృతి**

యూరియా కోసం వెళ్లి గాయపడిన మహిళా రైతు చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఈనెల 11న గోన్యాతండాకు చెందిన పాతులోతు దస్సి(53) మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద యూరియా టోకెన్ల కోసం వరుసలో నిల్చున్నారు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో ఆమె కిందపడటంతో తుంటి ఎముక విరిగింది. ఆమెను మొదట మిర్యాలగూడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి, తరువాత మెరుగైన చికిత్స కోసం ఈ నెల 16న నల్గొండలోని మరో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు.

# ఓట్ల చోరీని.. భారత జెన్ జీ అడ్డుకుంటుంది

న్యూఢిల్లీ

భారత్‌లోనూ జెన్–జీ ఓట్ల చోరీని అడ్డుకుంటుందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్య రాజకీయ దుమారం రేపింది. ఓట్ల దొంగలను ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ రక్షిస్తున్నారని గురువారం ప్రత్యక్ష దాడికి దిగిన ఆయన.. ఓట్ల చోరీని అడ్డుకోవాలని 2000వ సంవత్సరం దరిదాపుల్లో జన్మించిన విద్యార్థులు, జెన్–జీకి శుక్రవారం 'ఎక్స్'లో పిలుపిచ్చారు. 'ఈ దేశ యువత, ఈ దేశ విద్యార్థులు.. ఈ దేశ జెన్–జీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటారు. ఓట్ల చోరీని అడ్డుకుంటారు. నేనెప్పుడూ వారికి అండగా నిలుస్తా' అని తెలిపారు. నేపాల్లో జెన్–జీ చేపట్టిన ఉద్యమం హింసాత్మకం కావడం.. 50 మందికిపైగా విద్యార్థులు మరణించడం.. తదనంతర పరిణామాల్లో కేపీ శర్మ ఓలీ ప్రభుత్వం కుప్పకూలడం తెలిసిందే. రాహుల్ జెన్–జీ ప్రస్తావన తేవడంపై బీజేపీ మండిపడింది. ఇది నేపాల్ తరహా సంక్షోభాన్ని రెచ్చగొట్టడమేనని బీజేపీ ?ఎంపీ నిశికాంత్ దూబే 'ఎక్స్'లో విమర్శించారు. 'భారత జెన్–జీ.. కుటుంబ రాజకీయాలకు, అవినీతికి, సైద్ధాంతిక అస్పష్టతకు వ్యతిరేకం. అనువంశిక రాజకీయాలను తీవ్రంగా వ్యతిరేకిస్తారు. నెహ్రూ, ఇందిర, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీని చూసినవారు రాహుల్‌ను ఏ విధంగా భరిస్తారు? అవినీతికి వ్యతిరేకులైన యువత మిమ్మల్ని తరిమికొట్టకుండా ఉంటారా? జెన్–జీలో ఆగ్రహం పెల్లుబికితే ఈ దేశం వదిలి వెళ్లిపోవడానికి రాహుల్



సిద్ధంగా ఉండాలి. బంగ్లాదేశ్‌లో ఆందోళనకు దిగినవారు ఇస్లామిక్ రాజ్యం కోరుకుంటున్నారు. నేపాల్ యువత హిందూ రాజ్యం అడుగుతున్నారు. భారత్‌నూ వారు హిందూరాజ్యంగా మార్చవచ్చు. దేశం వీడిపోవడానికి రాహుల్ సన్నాహాలు చేసుకోవాలి' అని స్పష్టంచేశారు. అంతర్యుద్ధం రావాలని ఆయన కోరుకుంటున్నారని.. దేశాన్ని చీల్చడానికి సొరొస్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్నారని విమర్శించారు.

మహారాష్ట్ర సీఎం, బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ ఆయనపై మండిపడ్డారు. రాహుల్ 'అర్బన్ నక్సల్' అని.. దేశంలో అంతర్యుద్ధాన్ని రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ప్రజలు కాంగ్రెసను ఎన్నుకోకపోతుండడంతో.. ప్రత్యామ్నాయ మార్గాల్లో అధికారంలోకి రావాలన్నది రాహుల్ ఆలోచనగా ఉందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ మండిపడ్డారు. 'ప్రపంచంలోనే మనది అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. రాహుల్‌ను ప్రజలెన్నుకోకపోవడం మా తప్పా? భారత్‌ను నేపాల్, బంగ్లాదేశ్‌లతో పోల్చుతూ చెత్త ప్రకటనలు చేస్తున్నారు. ఇలాంటి మనస్తత్వాలను భారతీయులు అంగీకరించరు. అరాచకం సృష్టించడానికి ఆయన ఇచ్చిన పిలుపును ప్రజలు ఆమోదించరు' అని స్పష్టంచేశారు.

**ఈసీ.. చునావ్ కీ చౌకీదార్: రాహుల్**

ఈసీపై రాహుల్ మళ్లీ ఆరోపణలకు దిగారు. దానిని 'చునావ్ కీ చౌకీదార్ (ఎలక్షన్ వాచ్‌మన్)'గా అభివర్ణించారు. 'వేకువన 4 గంటలకు నిద్ర లేస్తారు.. 36 సెకన్లలో రెండు ఓట్లు తొలగిస్తారు.. తర్వాత మళ్లీ నిద్రపోతారు.. ఓట్ల చోరీ జరుగుతున్నది ఇలాగే. చునావ్ కీ చౌకీదార్ మెలకువగానే ఉంటారు. ఓట్ల దొంగతనాన్ని చూస్తూనే ఉంటారు.. మళ్లీ దొంగలనే కాపాడుతుంటారు' అని శుక్రవారం 'ఎక్స్'లో ధ్వజమెత్తారు. ఓట్ల దొంగతనం ఎలా జరుగుతోందో గురువారం తాను చెప్పిన 36 సెకన్ల వీడియోను ఈ సందర్భంగా ఆయన షేర్ చేశారు.

# నెలాఖరున మోడీ ట్రంప్ భేటీ

న్యూఢిల్లీ : సుంకాల యుద్ధం మధ్య, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం సాధ్యమేనా? ఇద్దరు నాయకుల మధ్య సమావేశం భారతదేశం–అమెరికా సంబంధాలను పునరుద్ధరిస్తుందా? అనేక ప్రశ్నలు ఉన్నాయి. వాటికి సమాధానాలు భారతీయులకే కాకుండా మొత్తం ప్రపంచం కూడా ఎదురుచూస్తోంది. ప్రధాని మోదీ–ట్రంప్ త్వరలోనే కలుసుకోబోతున్నట్లు సమాచారం. మలేసియా వేదికగా మోదీ–ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఇరుదేశాధినేతలు మొదటిసారి భేటీ కాన్నారు.ఆపరేషన్ సిందూర్‌పై డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు, భారత్‌పై భారీగా సుంకాల విధింపు వేళ ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే నెల అక్టోబర్‌లో మలేషియాలో జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంపై అందరి దృష్టి నెలకొంది. ఈ సందర్భంగా ఇద్దరు నేతల మధ్య ముఖాముఖి సమావేశం జరిగే అవకాశం ఉంది. అయితే ఈ నెల చివర్లో న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం (జఔఉం) సమావేశానికి ప్రధాని మోదీ హాజరు కావడం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.అయితే, మలేషియాలో ట్రంప్–మోదీ సమావేశం గురించి ఇప్పటివరకు అధికారిక చర్చలు జరగలేదు. అంతేకాకుండా, ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి ఇద్దరు నాయకుల హాజరును ఇటు భారత్ అటు అమెరికా అధికారికంగా ప్రకటించలేదు. అయినప్పటికీ, ప్రధానమంత్రి మోదీ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశాలకు హాజరవుతున్నట్లు సమాచారం. ఈసారి కూడా ఆయన పాల్గొనే అవకాశం ఎక్కువగా ఉంది. ఇంతలో, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వచ్చే నెలలో మలేషియాను సందర్శిస్తారని మలేషియా ప్రధానమంత్రి



దాతుక్ సెరి అన్వర్ ఇబ్రహీం ధృవీకరించారు. "అధ్యక్షుడు ట్రంప్ వచ్చే నెలలో మలేషియాను సందర్శించి 47వ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతానని ఫోన్ చేశారు" అని అమ్ బ్యాంక్ గ్రూప్ స్వర్ణోత్సవ వేడుకల్లో మలేషియా ప్రధాని అన్వర్ అన్నారు.ఈ శిఖరాగ్ర సమావేశానికి చైనా ప్రధాన మంత్రి లీ కెకియాంగ్ కూడా హాజరవుతారు. ఆసియాన్ శిఖరాగ్ర సమావేశం (అక్టోబర్ 26–28) సందర్భంగా మోదీ, ట్రంప్ కలుసుకుంటే, నవంబర్‌లో భారతదేశంలో జరగనున్న క్వాడ్ నాయకుల శిఖరాగ్ర సమావేశానికి సన్నద్ధం కావడంలో అది కీలకం కావచ్చు. క్వాడ్ శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి ట్రంప్ భారతదేశాన్ని కూడా సందర్శించవచ్చని భావిస్తున్నారు. ప్రధాని మోదీ, డోనాల్డ్ ట్రంప్ ఎప్పుడు, ఎక్కడ కలుసుకుంటారు? దీపావళి నాడు ఈ ఇద్దరు స్నేహితులు కలుస్తారా? అన్నదీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.ఇటీవల భారతదేశంలో నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్, అధ్యక్షుడు ట్రంప్ క్వాడ్ శిఖరాగ్ర సమావేశానికి, ముఖ్య నాయకుల సమావేశానికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. అయితే, ఆయన ఎటువంటి తేదీలను నిర్ధారించలేదు. గతంలో, జూన్ 17న జరిగిన ఫోన్ సంభాషణలో, ట్రంప్ భారతదేశాన్ని సందర్శించాలన్న ప్రధాని మోదీ ఆహ్వానాన్ని అంగీకరించారు. ప్రస్తుతం, ట్రంప్ ప్రయాణ ప్రణాళికలకు సంబంధించి భారతదేశానికి వాషింగ్టన్ నుండి ఎటువంటి అధికారిక సూచనలు అందలేదు. ఇప్పుడు అందరి దృష్టి మలేషియాలో జరిగే ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంపై ఉంది. ఇక్కడ ట్రంప్–మోదీ మధ్య సమావేశం ప్రపంచ దౌత్యానికి ప్రధాన సంకేతంగా మారబోతుంది.

# భారత్ దాడి నిజమే

లాహోర్ : పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థల గుట్టు ఒక్కొక్కటిగా రట్టవుతోంది. కొన్ని రోజుల క్రితం జైషే మహమ్మద్ (జేఈఎం) కమాండర్ భారత సైన్యం దాడుల గురించి నిజాలు వెల్లడించగా, తాజాగా లష్కరే తోయిబా (ఎల్ఈటీ) వంతు వచ్చింది. భారత సైన్యం జరిపిన 'ఆపరేషన్ సిందూర్' దాడిలో తమ ప్రధాన స్థావరం పూర్తిగా ధ్వంసమైందని లష్కరే కమాండర్ ఖాసిం స్వయంగా అంగీకరించడం సంచలనం సృష్టిస్తోంది. ఈ ఒప్పుకోలు వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాకిస్థాన్ మరోసారి అంతర్జాతీయంగా ఇరకాటంలో పడింది.సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్న ఒక వీడియోలో, లష్కరే కమాండర్ ఖాసిం పాకిస్థాన్‌లోని మురిద్కేలో నిర్మాణంలో ఉన్న ఒక ప్రదేశం ముందు నిలబడి మాట్లాడాడు. "భారత్ జరిపిన దాడిలో ధ్వంసమైన మర్కజ్ తైబా శిథిలాలపై నేను నిలబడి ఉన్నాను. దీని పునర్నిర్మాణ ప్రక్రియ కొనసాగుతోంది. దేవుడి దయతో, ఈ మసీదును మునుపటి కంటే పెద్దదిగా నిర్మిస్తాం" అని పేర్కొన్నాడు. గతంలో ఈ స్థావరంలో ఎందరో ముజాహిదీన్లు, తలబాలు శిక్షణ పొంది విజయం సాధించారని కూడా ఖాసిం అంగీకరించాడు.ఈ ఏడాది మే 7న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు 26 మంది పౌరులను హతమార్చిన ఘటనకు ప్రతీకారంగా, భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్థాన్, పీవోకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఏకకాలంలో దాడులు జరిపింది. ఇందులో భాగంగానే మురిద్కేలోని లష్కరే ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసింది. అయితే, ఆ భవనాన్ని ఉగ్రవాద సంస్థ ఇకపై



ఉపయోగించడం లేదని పాకిస్థాన్ బుకాయించే ప్రయత్నం చేసింది.మరో వీడియోలో లష్కరే తోయిబా డిప్యూటీ చీఫ్ సైఫుల్లా కసూరి మాట్లాడుతూ మురిద్కే స్థావరం పునర్నిర్మాణానికి పాకిస్థాన్ ప్రభుత్వం, సైన్యం నిధులు సమకూరుస్తున్నాయని చెప్పడం గమనార్హం. ఈ వాదనలకు బలం చేకూరుస్తూ లష్కరే తన ప్రధాన కార్యాలయాన్ని రహస్యంగా పునర్నిర్మిస్తోందని భారత నిఘా వర్గాలు కూడా ధ్రువీకరించాయి. 2026 ఫిబ్రవరి 5న (కశ్మీర్ సాలిడారిటీ డే) ఈ కొత్త భవనాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం.గతంలో జైషే మహమ్మద్ కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ కూడా ఇలాగే ఒక వీడియోలో మాట్లాడుతూ బహావల్‌పూర్‌పై జరిగిన దాడుల్లో జేఈఎం చీఫ్ మసూద్ అజార్ కుటుంబం 'ఛిన్నాభిన్నమైంది' అని అంగీకరించాడు. ఆపరేషన్ సిందూర్‌లో చనిపోయిన వారి అంత్యక్రియలకు పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ స్వయంగా జనరల్స్‌ను పంపారని కూడా అతను తెలిపాడు. ఇలా ఉగ్రవాదులే స్వయంగా నిజాలు బయటపెడు తుండటంతో, ఉగ్రవాదానికి అండగా నిలుస్తున్న పాకిస్థాన్ వైఖరి మరోసారి బహిర్గతమైంది.

## 474 పొలిటికల్ పార్టీల గుర్తింపు రద్దు

ఢిల్లీ

దేశవ్యాప్తంగా 474 రిజిస్టర్ పొలిటికల్ పార్టీల గుర్తింపును కేంద్ర ఎన్నికల సంఘం రద్దు చేసింది. వరుసగా ఆరేళ్ల పాటు పోటీ చేయకపోవడంతో రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ప్రక్రియ ప్రక్షాళనలో భాగంగా గుర్తింపులేని పార్టీలపై ఈసీఐ దృష్టి పెట్టింది. మొదటి విడతలో 334 రిజిస్టర్డ్ పార్టీలను రద్దు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం.. తాజాగా 474 పార్టీల గుర్తింపు రద్దు చేసింది. దీంతో ఇప్పటివరకు మొత్తం 808 రిజిస్టర్ పార్టీల గుర్తింపును ఈసీఐ రద్దు చేసింది. మరో 359 పార్టీల గుర్తింపు రద్దు చేసే ప్రక్రియలో ఈసీఐ ఉన్నట్లు సమాచారం. తాజాగా ఏపీలో 17, తెలంగాణలో 9 రాజకీయ పార్టీల గుర్తింపు రద్దు చేసింది. ఇప్పటివరకు 2520 గుర్తింపు లేని రిజిస్టర్ రాజకీయ పార్టీలు ఉండగా, తాజా తొలగింపుతో ఈ సంఖ్య 2046కు తగ్గిందని ఎన్నికల సంఘం వెల్లడించింది. ప్రస్తుతం ఆరు జాతీయ పార్టీలు, 67 ప్రాంతీయ పార్టీలు ఉన్నాయని పేర్కొంది.

## లంబాడీల ఎస్టీ హెూదాపై సుప్రీంలో విచారణ



న్యూఢిల్లీ

బంజారా, లంబాడీ, సుగాలీ కులాలను షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జాబితాలో చేర్చడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. జస్టిస్ జె.కె. మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్లపై విచారణ జరిపింది. పిటిషనర్లు పోడియం బాలరాజు, మోడి యం శ్రీనివాసరావు సహా మరో ఇద్దరి తరఫున సీనియర్ న్యాయవాది పరమేశ్వరన్‌తో పాటు న్యాయవాదులు అల్లంకి రమేశ్, ఉండవల్లి అరుణ్ కుమార్, ఆర్.మమత వాదనలు వినిపించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 342కు పూర్తిగా విరుద్ధమని వారు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అసలైన ఆదివాసీ తెగలతో పోలిస్తే ఈ వర్గాలు ఇప్పటికే ఆర్థికంగా, సామాజికంగాఅభివృద్ధి చెందాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం, ఈ అంశంపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ప్రధాన పిటిషన్లతో ఈ వ్యాజ్యాలను జత చేయా లని ఆదేశిస్తూ, విచారణను వాయిదా వేసింది.

## అఫ్గాన్ భవిష్యత్తు వారి చేతుల్లోనే

అఫ్గానిస్థాన్‌లోని బాగ్రాం వైమానిక స్థావరాన్ని మళ్లీ స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా చైనా స్పందించింది. బాగ్రాంలో అమెరికా మళ్లీ పాగా వేసే నిర్ణయాన్ని అఫ్గాన్ ప్రజలకు వదిలేయాలని అభిప్రాయపడింది. వారి భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని పేర్కొంది. "అఫ్గాన్ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాన్ని చైనా గౌరవిస్తుంది. అఫ్గాన్ భవిష్యత్తు అక్కడి ప్రజల చేతుల్లోనే ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచడం వల్ల మద్దతు లభించదు. ప్రాంతీయ స్థిరత్వం కోసం సంబంధిత పక్షాలు నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాయని ఆశిస్తున్నాం" అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ పేర్కొన్నారు. బ్రిటన్ పర్యటనలో భాగంగా ప్రధాని కీర్ స్టార్మర్‌తో భేటీ అనంతరం మాట్లాడిన డొనాల్డ్ ట్రంప్.. అఫ్గానిస్థాన్‌లోని బాగ్రాం వైమానిక స్థావరంలో మళ్లీ పాగా వేయాలని భావిస్తున్నామని చెప్పారు. ప్రత్యర్థి చైనా అణ్వాయుధ తయారీ కేంద్రాలకు అతి దగ్గరగా ఉంటుందని, కేవలం గంట వ్యవధిలో వెళ్లవచ్చన్నారు. మరోవైపు, అఫ్గాన్ నుంచి తమ బలగాలను ఉపసంహరించుకున్న వెంటనే తాలిబాన్ ప్రభుత్వంతో చైనా దౌత్య సంబంధాలు ఏర్పరచుకుందని, చమురు వెలికితీత, కాపర్ గని పునరుద్ధరణ కోసం పెట్టుబడులు పెట్టిందని అగ్రరాజ్యం చెబుతోంది.


## పాకిస్థాన్‌కు అగ్రరాజ్యం అమెరికా షాక్

న్యూఢిల్లీ



పాకిస్థాన్‌కు అగ్రరాజ్యం అమెరికా షాకిచ్చింది. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ దానికి చెందిన మజీద్ బ్రిగేడ్ ని విదేశీ ఉగ్రవాద సంస్థలుగా గుర్తించాలంటూ యూఎన్ భద్రతా మండలిలో చైనా,పాక్ చేసిన అభ్యర్థనను అమెరికా అడ్డుకుంది. బలూచ్ ఆర్మీ, మజీద్ బ్రిగేడ్‌పై ఆంక్షలు విధించాలంటూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో పాక్–చైనా ఉమ్మడి బిడ్‌ను సమర్పించాయి. ఈ సందర్భంగా ఐక్యరాజ్య సమితిలో పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ.. మోఎఒ–ఐ, అల్ ఖైదా, తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్, బలోచ్ ఆర్మీ, మజీద్ బ్రిగేడ్ సహా పలు ఉగ్రవాద గ్రూపులు ఆఫ్ఘనిస్థాన్ కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఉద్భవిస్తున్న ఉగ్రవాదం పాక్ ప్రాథమిక జాతీయ భద్రతకు ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ అభ్యర్థన మేరకు ఆ ఉగ్రసంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే, పాక్–చైనా చేసిన ఈ అభ్యర్థనను యూఎస్, యూకే, ఫ్రాన్స్ అడ్డుకున్నాయి. ఈ గ్రూపులను ఉగ్ర సంస్థలుగా గుర్తించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొన్నాయి.కాగా, పాకిస్థాన్ ఆర్మీ ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిం మునీర్ పర్యటన వేళ.. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ దానికి చెందిన మజీద్ బ్రిగేడ్ ను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా గుర్తిస్తూ అమెరికా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. బీఎల్ఏని 2019లోనే.. 'స్పెషల్లీ డెజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ (ఎస్‌డీజీటీ)' జాబితాలో చేర్చిన అమెరికా.. మజీద్ బ్రిగేడ్‌ను కూడా బీఎల్ఏలో భాగంగానే భావిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో గతనెల కీలక ప్రకటన చేశారు.ఇటీవలే కాలంలో బీఎల్ఏకు చెందిన మజీద్ బ్రిగేడ్ పాక్‌లోని పలు ప్రాంతాల్లో వరుస దాడులకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. పాక్ సైన్యమే లక్ష్యంగా ఆత్మాహుతి దాడులు నిర్వహిస్తోంది. 2024లో కరాచీ ఎయిర్‌పోర్ట్, గ్వాదర్ పోర్ట్ అథారిటీపై బీఎల్ఏ దాడులు చేపట్టింది. ఇక ఈ ఏడాది అంటే 2025లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ చేసి దాదాపు 300 మంది ప్యాసింజర్లను బందీలుగా చేసుకుంది. పాక్ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి వారిని విడిపించింది. ఈ రైలు హైజాక్ ఘటనలో 31 మంది పౌరులు, పాక్ సైనికులు చనిపోయారు. ఇలా వరుస దాడులతో బలూచ్ ఆర్మీని ఉగ్రసంస్థగా గుర్తించాలని పాక్ కోరుతూ వస్తోంది.

# ఓజీ ప్లానింగ్ అదరహో..



ఈ మధ్య పెద్ద సినిమాల రిలీజ్ ప్లానింగ్ సరిగా లేకపోవడం వల్ల వాటి ఓపెనింగ్స్ విషయంలో కొంత ఇబ్బంది తప్పడం లేదు. సెన్సార్ చేయించడంలో ఆలస్యం చేస్తున్నారు. అలాగే అదనపు రేట్లు, షోల కోసం ప్రభుత్వాల నుంచి జీవోలు తెప్పించుకోవడంలోనూ ఆలస్యం అవుతోంది. దరఖాస్తు ఆలస్యంగా చేస్తున్నారా.. అక్కడ ప్రభుత్వాల వైపు నుంచి ఆలస్యం జరుగుతోందా తెలియడం లేదు కానీ.. చాలా సినిమాలకు రిలీజ్‌కు రెండు మూడు రోజుల ముందు వరకు క్లియరెన్స్ రావట్లేదు. దీంతో బుకింగ్స్ బాగా లేటుగా మొదలు పెడుతున్నారు. దీని వల్ల జనాల సమయం వృథా అవుతోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌లో కూడా కోత పడుతోంది. అదనపు రేట్లు, షోల వల్ల వచ్చే ప్రయోజనం కూడా దెబ్బ తింటోంది. హరిహర వీరమల్లు, వార్–2, కూలీ.. లాంటి క్రేజీ సినిమాల విషయంలో వాటి మేకర్స్ ఇలాగే ఇబ్బంది పడ్డారు. ఐతే టాలీవుడ్ నెక్ట్స్ బిగ్ రిలీజ్ 'ఓజీ' మేకర్స్ మాత్రం ఆ తప్పు చేయలేదు. ఈ సినిమాకు ఏపీలో వారం ముందే రేట్లు, షోలకు సంబంధించిన జీవో వచ్చేసింది. డిస్ట్రిబ్యూటర్లు చాలా ముందుగానే ప్రిమియర్స్‌కు సన్నాహాలు చేసుకుంటున్నారు. మిగతా షోలకు కూడా పర్ఫెక్ట్ ప్లానింగ్ జరుగుతోంది. తెలంగాణలో అదనపు రేట్లు, షోలకు అనుమతులు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. చారిత్రక నేపథ్యం ఉన్న సినిమా అనే కారణంతో 'వీరమల్లు'కు ఛాన్స్ ఇచ్చారే తప్ప.. 'ఓజీ'కి ఆ అవకాశం ఉండకపోవచ్చు.



# వెరైటీ ఫోజులతో రాశి సింగ్ అందాలు..

# లెజెండరీ స్టార్లను ఇలా గుర్తు చేసుకోవాలి




ఇప్పటి ట్రెండ్ ఎలా ఉందంటే రీ రిలీజులకు సైతం రెగ్యులర్ టికెట్ రేట్లు పెట్టి దోచేసుకుంటున్నారు. కొందరైతే ఇంకో మెట్టు పైకెక్కి నూటా యాభై రూపాయలు ఉన్న చోట ప్రభుత్వ గరిష్ట పరిమితి ఉంది కదాని రెండు వందల దాకా పెట్టేసి అభిమానుల ఎమోషన్లను క్యాష్ చేసుకుంటున్నారు. ఈ మధ్య ఆర్టిసి క్రాస్ రోడ్స్ లో ఇదో నిత్య కృత్యంగా మారిపోయింది. అందుకే సామాన్య ప్రేక్షకులు మాకొద్దు ఈ పాత సినిమాలంటూ యూట్యూబ్, ఓటిటిలో చూసుకుంటున్నారు. ఇది గుర్తించారు కాబోలు అక్కినేని ఫ్యాన్స్ ఒక మంచి ఆలోచన చేశారు. అక్కినేని నాగేశ్వరరావు గారి 101వ జయంతి సెప్టెంబర్ 20 అంటే శనివారం వస్తోంది. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ ఎవర్ గ్రీన్ క్లాసిక్స్ ని ఎంపిక చేసిన ప్రధాన నగరాల్లో ఉచితంగా ప్రదర్శించబోతున్నారు. వైజాగ్, విజయవాడ, హైదరాబాద్, ఒంగోలు తదితర ప్రాంతాల్లో పైసా ఖర్చు లేకుండా ప్రేమాభిషేకం, డాక్టర్ చక్రవర్తి లాంటి క్లాసిక్స్ ని చూసేయవచ్చు. బుక్ మై షోలో చేసుకున్నా ఎలాంటి రుసుము ఉండదు. లేదా నేరుగా థియేటర్ కు వెళ్లినా ఫ్రీగా కుర్చీలో కూచుని చూసేయడమే. అక్కినేని ఫ్యాన్స్ ఎప్పటికీ మర్చిపోలేని ఆణిముత్యాల్లాంటి సినిమాలవి. ముఖ్యంగా ప్రేమాభిషేకంకు కల్ట్ ఫాలోయింగ్ ఉంది. నలభై సంవత్సరాల పాత సినిమా అయినా సరే పాటలు ఇప్పటికీ వినగానే ఊపేస్తాయి. ఇలాంటి ప్రదర్శనలు మొదటిసారి కాదు. గతంలో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఆయన నటించిన మూడు వందల పైచిలుకు సినిమాలను రోజుకు ఒకటి చొప్పున గుంటూరు పెమ్మసాని థియేటర్ లో ఏడాది పాటు వేశారు.




# కేరళలో తీసిన తెలుగు మూవీ.. టీజర్ రిలీజ్

గతేడాది రిలీజైన 'క' సినిమాతో కిరణ్ అ?బ్బవరం.. చాన్నాళ్ల తర్వాత ఓ హిట్ అందుకున్నాడు. కానీ ఈ ఏడాది 'దిల్ రుబా'తో ఫ్లాప్ చవిచూశాడు. ప్రస్తుతం మూడు చిత్రాల్లో నటిస్తున్నాడు. వీటిలో ఒకటి 'కె ర్యాంప్'. జైన్స్ నాని అనే దర్శకుడు ఈ మూవీ తీస్తున్నాడు. దీపావళికి సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. ఒకటి రెండు బూతులు, లిప్ కిస్‌లతో యూత్‌ని ఆకట్టుకునేలానే ఉంది. ఈ సినిమా షూటింగ్ అంతా కేరళలోనే తీసినట్లు టీజర్ బట్టి అర్థమైంది. టీజర్ బట్టి చూస్తే రొటీన్ స్టోరీలానే అనిపిస్తుంది కానీ కామెడీ కాస్త ఎక్కువగానే ఉండనుందని అనిపిస్తుంది. ఇందులో కిరణ్ సరసన యుక్తి తరేజా హీరోయిన్‌గా చేసింది. అక్టోబరు 18న మూవీ థియేటర్లలోకి రానుంది. మరి ఈసారి కిరణ్ ఏం చేస్తాడో చూడాలి?




# 'కాంతార: చాప్టర్ 1' ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్..

కన్నడ నుంచి రాబోతున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో 'కాంతార: చాప్టర్ 1' ఒకటి. కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం కాంతార సినిమాకు ప్రీక్వెల్‌గా వస్తుంది. ఈ సినిమాని హొంబలే ఫిల్మ్ నిర్మిస్తుండగా.. రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుంది. వరల్డ్‌వైడ్‌గా అక్టోబర్ 02 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ మొదలుపెట్టారు మేకర్స్. ఇందులో భాగంగానే తాజాగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా ట్రైలర్‌ను సెప్టెంబర్ 22న మధ్యాహ్నం 12.45 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలిపింది. దాదాపు రూ. 400 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కాబోతుంది.



# స్టార్ హీరో సినిమా ఆఫర్ అయినా పాత్ర నచ్చకపోతే చెయ్యను

రీసెంట్‌గా 'హృదయపూర్వం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సక్సెస్ అందుకున్న హీరోయిన్ మాళవిక మోహనన్.. ఓ ఇంటర్వ్యూలో పాల్గొని పెద్ద సినిమాల్లో కాదు.. పాత్ర బలంగా ఉన్నా సినిమాలు చేయాలని ఉందటూ చెప్పుకొచ్చింది. 'ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన మొదట్లో ఎవరైనా స్టార్ హీరోలు, స్టార్ డైరెక్టర్స్ సినిమాలో చాన్స్ వస్తే చేయాలి అనుకుంటారు. అలా చేస్తే కెరీర్‌లో తొందరగా ఫేమ్ వస్తుందని భావిస్తారు. కానీ కాలక్రమేనా ఆ ఆలోచనలో మార్పు వస్తుంది. నేను మొదట్లో అలాగే అనుకునే దాన్ని. కానీ ఇప్పుడు ప్రేక్షకుల హృదయాల్లో గుర్తిండిపోయే పాత్రలు చేస్తూ హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకోవాలి అనుకుంటున్నా. పెద్ద సినిమాలో ఆఫర్ వస్తే జాయిన్ కావచ్చు కానీ.. అది గుర్తింపు లేని పాత్ర అయితే ప్రేక్షకులు మనల్ని అంగీకరించరు. అందుకే అవకాశాలు రావడం కాస్త ఆలస్యం అయినా మంచి కథ ఎంచుకుని, స్ట్రాంగ్ పాత్రతో ప్రేక్షకులను అలరించాలి అనుకుంటున్నా. బాలీవుడ్‌లో కూడా అలాంటి కథలనే ఎంచుకునేందుకు ప్రయత్నిస్తున్నా' అని తెలిపింది మాళవిక. ప్రజెంట్ మాళవిక మోహనన్ చేతిలో ప్రభాస్ 'రాజాసాబ్', కార్తీ 'సర్దార్ 2' వంటి చిత్రాలు ఉన్నాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.